జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

ప్రజాపాలన దినపత్రికలో
అతి తక్కువ ఖర్చుతో
మీ స్నేహితులకు బంధువులకు
దసరా శుభాకాంక్షలు తెలపండి
వివరాలకు
8886022523, 9000621111, 9948725373
సంప్రదించండి

సంపుటి 7 సంచిక 220 | హైదరాబాద్, అక్టోబరు 21 శనివారం 2023 | 8 పేజీలు | వెల : 5.00

## ఎన్నికల వేళ ఏరులై పారుతున్న మద్యం..

### ఒక్కరోజులో కోటి రూపాయల లిక్కర్ సీజ్..



హైదరాబాద్: ఇవాళ ఒక్క రోజే నిర్మల్, నల్గొండ, హైదరాబాద్, మేడ్చల్, రంగారెడ్డి జిల్లాలకు సంబంధించిన ఆరు లిక్కర్ షాపుల నుంచి కోటి 42 లక్షల వాల్యూ ఉన్న మద్యాన్ని సీజ్ చేసినట్టుగా ఎక్సైజ్ శాఖ తెలిపింది. నిర్మల్‌లోని ఒక షాపులో 1560 లీటర్లు, నల్గొండలో గల ఒక షాపులో 1876 లీటర్లు, హైదరాబాద్ 2369 లీటర్లు, రంగారెడ్డిలో 5998 లీటర్లు, మేడ్చల్‌లో 3777 లీటర్లు సీజ్ చేసినట్లు చెప్తున్నారు. స్వాధీనం చేసుకున్న మద్యం విలువ దాదాపు ఒక కోటి 42 లక్షల విలువ ఉన్నట్టుగా ఎక్సైజ్ శాఖ తెలుపుతుంది ఒక్కరోజులోనే ఇంత పెద్ద ఎత్తున నిల్వ ఉన్న మద్యాన్ని పట్టుకోవడం చర్చనీయాంశమైంది. ఇంకా ఎన్నికలకు 40 రోజుల్లో పైగా సమయం ఉన్న నేపథ్యంలో ఎంతమేర లిక్కర్ పట్టుబడుతుందో అన్నది ఊహకే అందడం లేదు.

**గత ఎన్నికల్లో దొరికింది 2 కోట్ల లిక్కర్**

2018 ఎన్నికలతో పోలిస్తే ఈసారి ఎన్నికల్లోనే ఎక్కువ మొత్తంలో లిక్కర్‌ను పోలీస్ శాఖ సీజ్ చేసింది.. 2018 లో జరిగిన సాధారణ ఎన్నికల్లో దాదాపు రెండు కోట్ల 38 లక్షల 22,184 రూపాయల లిక్కర్‌ను గత ఎన్నికల్లో తెలంగాణ పోలీసులు సీజ్ చేశారు.. కానీ ఈసారి దాదాపు ఎన్నికల షెడ్యూల్ వచ్చిన పది రోజుల్లోనే ఇప్పటివరకు మూడు కోట్ల 60 లక్షల 57000 రూపాయలు విలువ చేసే లిక్కర్ సీజ్ చేశారు.. ఇంకా ఎన్నికలకు 40 రోజులకు పైగా ఉన్న నేపథ్యంలో ఈ సారి పట్టుబడే లిక్కు విలువ 50 కోట్లు దారుతుందని అంచనా వేస్తున్నారు.

## బీఆర్ఎస్ హ్యాట్రిక్ విజయం ఖాయం..

### 95 నుంచి 105 స్థానాల్లో గెలుపు పక్కా : సీఎం కేసీఆర్



హైదరాబాద్ : ప్రజాపాలన ప్రతినిధి: త్వరలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ హ్యాట్రిక్ విజయం సాధించడం ఖాయమని ముఖ్యమంత్రి కేసీఆర్ స్పష్టం చేశారు. 95 నుంచి 105 స్థానాల్లో గెలుస్తున్నాం.. అందులో డౌటే లేదని కేసీఆర్ తేల్చిచెప్పారు. తూఫ్రాన్ పరిధిలోని తూంకుంటలోని కన్వెన్షన్ హాల్‌లో గజ్వేల్ నియోజకవర్గం బీఆర్ఎస్ నేతలతో సీఎం కేసీఆర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ.. కామారెడ్డికి పోతా అని మొదలు పెట్టినవ్ నీ సంగతి ఏందని జహంగీర్ బాయ్ అడిగిండు. దానికి ఓ కారణం ఉంది. గజ్వేల్‌లో ఇళ్లు, భూమి పెట్టుకుని నేనేందుకు అక్కడికి పోతా అని చెప్పాను. నేను ఇక్కడే ఉంటా.. నీవేం రంది పడకు అని చెప్పాను. గజ్వేల్‌లో ఎవరు గెలుస్తరో.. వానిదే రాష్ట్రంలో గవర్నమెంట్ వస్తదని చెప్పిండు. ఇది వెనుకటి నుంచి ఉన్నది కాబట్టి కచ్చితంగా నువ్వు ఇక్కడనే ఉండాలని చెప్పిండు. నేను పోతలేను.. అపోహ పడకు అని చెప్పిన అని కేసీఆర్ తెలిపారు. నా కోరిక ఏందంటే.. ఎంత మెజార్టీ తెస్తరు అనేది మీ దయ అని కేసీఆర్ అన్నారు. ప్రజలకు మనమేందో తెలిసిపోయింది. కొత్తగా చెప్పుకోవాల్సిన అవసరం లేదు. ఒక లెవల్‌కు వచ్చాం. ఈ టర్మ్‌లో మిగతావన్నీ చేసి పెడుతాం. గజ్వేల్ నియోజకవర్గంలో తిరిగేటప్పుడు ఒక బాధ ఉంటది.. ఎందుకంటే.. నాకున్న బాధ్యతను, బరువును బట్టి.. నాకు ఒకటే ఒక మిస్సింగ్ ఏముంటది అంటే.. పేరుకు ఎమ్మెల్యేను కానీ ప్రజలకు కనబడను. అదో పెద్ద సమస్య. అందులో మధ్యలో కరోనా ఆగం చేసింది. వచ్చే టర్మ్‌లో ప్రతి నెలలో ఒకరోజు నియోజకవర్గానికి కేటాయించి, ముఖ్య కార్యకర్తలతో కలిసి అభివృద్ధిపై చర్చిస్తాను. అన్ని రంగాల్లో రాష్ట్రానికే తలమానికంగా ఉండేలా గజ్వేల్‌ను అభివృద్ధి చేసే బాధ్యత నాది అని కేసీఆర్ స్పష్టం చేశారు.

### అవినీతి గురించి రాహుల్ గాంధీ మాట్లాడటం విడ్డూరంగా ఉంది: కేటీఆర్



హైదరాబాద్: కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత రాహుల్ గాంధీ అవినీతి గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందని మంత్రి కేటీఆర్ ఎద్దేవా చేశారు. టికెట్లు అమ్ముకున్నారని రేవంత్ రెడ్డిపై తెలంగాణ కాంగ్రెస్ నాయకులే ఈడీకి ఫిర్యాదు చేశారు. ఓటుకు నోటు కేసులో రేవంత్ ఇప్పటికే పట్టుబడ్డారు. స్వాతంత్ర్యం వచ్చినతర్వాత కాంగ్రెస్ అవసరం లేదని గాంధీజీ అన్నారు. ఇలాంటివారు పార్టీలో ఉంటారని మహాత్ముడు ఆనాడే ఊహించారేమోనని సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా విమర్శనాస్త్రాలు సంధించారు. పీసీసీ పోస్టును రూ. 50 కోట్లకు అమ్మారని ఎంపీ కోమటిరెడ్డి అన్నారు. ఒకరు పీసీసీ ప్రెసిడెంట్ పోస్టును విక్రయిస్తే మరొకరు కొనుగోలు చేశారు. ఇంత అవినీతి పార్టీలో ఉన్న రాహుల్ అక్రమాలపై లెక్చర్లు హాస్యాస్పదమని తెలిపారు. అవినీతి అనేది స్కాంగ్రెస్ పేరులోనే ఉందంటూ మరో పోస్టు చేశారు.

## ఈ ఎలక్షన్ దొరల తెలంగాణ, ప్రజల తెలంగాణ మధ్యే..

### రాహుల్ కీలక కామెంట్స్



జగిత్యాల: సింహాలు సింగిల్‌గానే కాదు.. గుంపులుగా కూడా వస్తాయ్ అంటున్నారు కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ. తెలంగాణాలో కాంగ్రెస్ సింహాలు గర్జిస్తున్నాయ్.. రాబోయేది బబ్బర్ షేర్ తెలంగాణా అన్నారు. ప్రజల తెలంగాణా కోసమే కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందన్నారు. తెలంగాణాలో తమ ప్రభుత్వం ఏర్పడ్డ వెంటనే, నాలుగు నెలల్లోనే ఓబీసీ కులగణన చేపట్టి.. వాళ్లకు రావల్సిన వాటా వాళ్లకు దక్కేలా చర్యలు తీసుకుంటామన్నారు. తెలంగాణాకు జరిగిన అన్యాయాన్ని ఈ క్యాస్ట్ సెన్సస్‌తోనే పూడుస్తామని జగిత్యాల సభలో ప్రామిస్ చేశారు రాహుల్. బీజేపీ, బీఆర్ఎస్‌లపై ఫైరయ్యారు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ. ప్రజా తెలంగాణ కోరుకుంటే..దొరల తెలంగాణ వచ్చిందని విమర్శించారు. ఓబీసీ కులగణనను ఎందుకు వ్యతిరేకిస్తున్నారని ప్రశ్నించారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే.. బలహీనవర్గాల కులగణన చేపడతామని స్పష్టం చేశారు. కులగణన అనేది దేశానికి ఎక్స్‌రే లాంటిదన్నారు రాహుల్ గాంధీ. తెలంగాణాకు జరిగిన అన్యాయాన్ని ఈ క్యాస్ట్ సెన్సస్‌తోనే పూడుస్తామని జగిత్యాల సభలో ప్రామిస్ చేశారు రాహుల్.

## బిఆర్ఎస్ కు మరో ఎమ్మెల్యే గుడ్ బై

### రాహుల్ సమక్షంలో కాంగ్రెస్ లో చేరిన రేఖా నాయక్



ఆర్మూర్ – ఖానాపూర్ ఎంఎల్ఏ రేఖా నాయక్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. రేఖానాయక్ తన భర్త శ్యామ్ నాయక్‌తో కలిసి ఆర్మూర్ సభలో రాహుల్ గాంధీ సమక్షంలో హస్తం తీర్థం పుచ్చుకున్నారు..రేఖనాయక్ ను, శ్యామ్ నాయక్‌ను పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి పార్టీలోకి ఆహ్వానించారు. వారికి రాహుల్ గాంధీ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరపూర్వక స్వాగతం పలికారు. కాగా, ఖానాపూర్ నియోజకవర్గంలో రేఖానాయక్‌కు ప్రజల నుంచి వ్యతిరేకత ఉండడంతో నుంచి జాన్సన్ నాయక్‌కు సీటు కేటాయించినట్టు సమాచారం. తనకు సీటు కేటాయించకపోవడంతో బిఆర్ఎస్‌పై రేఖా నాయక్ నిప్పులు చెరిగారు. జాన్సన్ నాయక్ అసలు ఎస్టినే కాదని మండిపడ్డారు. ఖానాపూర్‌లో తన సత్తా ఏమిటో చూపిస్తానని సిఎం కెసిఆర్‌కు సవాల్ విసిరారు. ఎన్నికలకు మూడు నెలల సమయం ఉండడంతో అతి త్వరలో తన నిర్ణయాన్ని ప్రకటిస్తానన్నారు. తాజాగా ఆమె కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు.

## ఐదుగురు ఐపీఎస్ అధికారుల బదిలీ



రాచకొండ,ప్రజాపాలన ప్రతినిధి: రాష్ట్రంలో పనిచేస్తున్న ఐదుగురు ఐపీఎస్ అధికారులను బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి శుక్రవారం రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు. డిజిపి కార్యాలయంలో పనిచేస్తున్న డాక్టర్ తరుణ్ జోషిని రాచకొండ జాయింట్ కమిషనర్ గా, గ్రేహౌండ్స్ గ్రూప్ కమాండర్ గా పనిచేస్తున్న రోహిత్ రాజును డీసీపీ సౌత్ ఈస్ట్ జోన్ కు, రాచకొండ ఎస్ బి లో పని చేస్తున్న బాలస్వామిని సౌత్ వెస్ట్ జోన్ డీసీపీగా, ఉమెన్ సేఫ్టీ విభాగంలో పనిచేస్తున్న నిఖిత పంత్ ను హైదరాబాద్ సిటీ టాస్కోర్స్ డిసిపిగా, నీతి నిరోధక శాఖ జాయింట్ డైరెక్టర్గా పనిచేస్తున్న డాక్టర్ చేతన మయిలబతుల ను పెద్దపల్లి డిసిపి గా బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

## అసెంబ్లీ ఎన్నికల వేళ ఈసీ కీలక నిర్ణయం..

### పోలీస్ శాఖలో మరో అధికారిపై బదిలీ వేటు




హైదరాబాద్: తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల వేళ మరో పోలీసు అధికారిపై కేంద్ర ఎన్నికల కమిషన్ బదిలీ వేటు వేసింది. టాస్క్ ఫోర్స్ ఓఎస్డీగా పనిచేస్తున్న రాధా కిషన్ రావుని ఎన్నికల విధుల నుంచి తప్పిస్తూ ఎన్నికల కమిషన్ ఆదేశాలు జారీ చేసింది. ఎన్నికల వేళ ఎన్నికల సంఘం తీసుకున్న ఈ నిర్ణయం చర్చనీయాంశంగా మారింది. గత వారం ముగ్గురు నగర పోలీస్ కమిషనర్లు , పది మంది జిల్లా ఎస్పీలు, జిల్లా కలెక్టర్లు సహా పలువురు ఐఏఎస్ అధికారులను ఎన్నికల విధుల నుంచి తప్పించిన కేంద్ర ఎన్నికల సంఘం.. రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి సిఫార్సు మేరకు వారి స్థానంలో కొత్త అధికారులకు పోస్టింగ్ ఇవ్వడం తెలిసిందే. ఈ వ్యవహారం సద్దుమణగక ముందే హైదరాబాద్ లో టాస్క్‌ఫోర్స్ డీసీపీగా పనిచేస్తున్న రాధా కిషన్ రావును ఎన్నికల విధుల నుంచి తప్పిస్తూ ఉత్తర్వులు ఇవ్వడం సంచలనంగా మారింది.. హైదరాబాద్ టాస్క్‌ఫోర్స్ డిసిపిగా గత ఏడు సంవత్సరాలుగా రాధా కిషన్ రావు బాధ్యతలు నిర్వహించారు. హైదరాబాదులో అత్యంత కీలకమైన సమయాల్లో ఆయన పోలీసు శాఖలో కీలక బాధ్యతలు నిర్వహించారు. సుదీర్ఘ కాలంగా హైదరాబాద్ టాస్క్ ఫోర్స్ (మిగతా 2లో..)

## బీసీ సీఎం! ఇదే బీజేపీ నినాదం.. నేడే కమలం జాబితా




న్యూఢిల్లీ, : తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీసీ ఎజెండాతో ముందుకెళ్తున్న భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ఎన్నికలకు ముందు 'బీసీ సీఎం' నినాదాన్ని ప్రకటించనున్నట్లు తెలిసింది. అభ్యర్థి ఎవరన్నది చెప్పకుండానే.. రాష్ట్ర జనాభాలో అత్యధిక జన సంఖ్య కల్గిన బీసీ సమూహం నుంచి ముఖ్యమంత్రిని చేస్తామంటూ ఆ పార్టీ అగ్రనాయకత్వం అధికారికంగా ప్రకటించే అవకాశం ఉంది. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు బీసీలకు ఇచ్చిన టికెట్ల కంటే ఎక్కువ సీట్లే తాము ఇస్తామంటూ ప్రకటిస్తున్న కమలదళ నేతలు, బీసీ ఓటుబ్యాంకును తమవైపు ఆకట్టుకునే ప్రయత్నాలు చేస్తున్నారు.రాష్ట్రంలో ఎన్నికలను ముక్కోణపు పోటీగా మార్చేందుకు సరికొత్త ఎత్తుగడలతో ముందుకెళ్తున్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీయే స్వయంగా బీసీ అన్న విషయాన్ని పలు వేదికలపై చెబుతున్న (మిగతా 2లో..)

## పట్టాలెక్కిన తొలి ర్యాపిడ్‌ఎక్స్ రైలు

### ప్రారంభించిన ప్రధాని మోడి



గాజియాబాద్ (ఉత్తరప్రదేశ్) : భారతదేశంలో ఇప్పటికే వందే భారత్ ఎక్స్‌ప్రెస్ పేరుతో సెమీ స్పీడ్ రైళ్లు దూసుకెళుతున్నాయి. ఇప్పుడు రీజనల్ ర్యాపిడ్ ఎక్స్ రైళ్లు పట్టాలపై పరుగులు తీయబోతున్నాయి. 'రీజనల్ ర్యాపిడ్ ట్రాన్సిట్ సిస్టమ్' పేరుతో ప్రాంతీయ రైళ్లను కేంద్ర సర్కార్ అందుబాటులోకి తీసుకువస్తోంది. దీనికి నమో భారత్‌గా పేరు పెట్టింది. ఉత్తరప్రదేశ్‌లోని సాహిబాబాద్ స్టేషన్‌లో ఢిల్లీ–గాజియాబాద్–మేరఠ్ రీజినల్ రాపిడ్ ట్రాన్సిట్ సిస్టమ్ కారిడార్‌ను ప్రధానమంత్రి నరేంద్రమోడి శుక్రవారం ప్రారంభించారు. అనంతరం తొలి ర్యాపిడ్‌ఎక్స్ రైలుకు ప్రధాని జెండా ఊపారు. ఈ కార్యక్రమంలో యూపి గవర్నర్ ఆనందీబెన్ పటేల్, ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, కేంద్రమంత్రి హర్‌దీప్ సింగ్ పురి తదితరులు పాల్గన్నారు. రైలును ప్రారంభించిన అనంతరం ప్రధాని మోడి అందులో ప్రయాణించారు. స్కూల్ విద్యార్థులు, ర్యాపిడ్‌ఎక్స్ రైలు సిబ్బందితో ముచ్చటించారు. గంటకు 180 కి.మీ గరిష్ఠ వేగం... గంటకు 180 కి.మీ.గరిష్ఠ వేగంతో దూసుకెళ్లేలా తీర్చిదిద్దిన ఈ హై స్పీడ్ రైలులో అధునాతన సదుపాయాలుంటాయి. ఢిల్లీ–గాజియాబాద్– మేరఠ్ మధ్య రూ. 30,000 కోట్లతో చేపట్టిన 'ప్రాంతీయ శీఘ్ర రవాణా వ్యవస్థ' (రీజనల్ ర్యాపిడ్ ట్రాన్సిట్ సిస్టమ్) కారిడార్‌లో సాహిబాబాద్–దుహై డిపో మధ్య ముందుగా 17 కి.మీ. దూరానికి ఈ రైలు రాకపోకలు సాగిస్తుంది. (మిగతా 2లో..)

## అక్రిడేషన్ లేని వర్కింగ్ జర్నలిస్టులకు ఎన్నికల పాసులు ఇవ్వాలి

**ఐజేయు జిల్లా అధ్యక్షుడు రహమాన్, జిల్లా కలెక్టర్ కు వినతి**



ఆసిఫాబాద్ జిల్లా అక్టోబర్ 18 (ప్రజాపాలన,ప్రతినిధి) : జిల్లాలోని అక్రిడేషన్ కార్డులు లేని వర్కింగ్ జర్నలిస్టులకు నవంబర్ 30వ తేదీన జరిగే ఎన్నికల పాసులు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ సహదేవరావు హేమంత్ బోర్కడే కు టీయూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్షులు అబ్దుల్ రహమాన్ కోరారు. బుధవారం జిల్లా కలెక్టర్ చాంబర్లో కలెక్టర్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. జిల్లాలో రెండో విడత అక్రిడేషన్ కార్డులు జారీ కాకపోవడంతో కొంతమంది జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు జారీ కాలేదని, అక్రిడేషన్ కార్డులు లేని వర్కింగ్ జర్నలిస్టులకు న్యూస్ కవరేజ్ కోసం ఎన్నికల పోలింగ్, కౌంటింగ్ పాసులు జారీ చేయాలని తెలిపారు. జర్నలిస్టులకు పాసులు లేకపోవడంతో కొంతమంది జర్నలిస్టులు వార్త సేకరణ కోసం ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా ఎన్నికల కమిషన్ అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా సహాయ కార్యదర్శి దేవునురి రమేష్, జర్నలిస్టులు జాడే రాందాస్ జాడే శ్రీనివాస్, కొమురం రాజు , రమేష్,తిరుపతి,రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గాల వారీగా ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల కేటాయింపు

**జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు**



ఆసిఫాబాద్ జిల్లా అక్టోబర్ 20 (ప్రజాపాలన,ప్రతినిధి) :అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికలలో భాగంగా జిల్లాలోని రెండు నియోజకవర్గాలకు బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వివి పేట్ల రాండమైజేషన్ లో భాగంగా కేటాయించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, దాసరి వేణు, ఆర్డీవో కధం సురేష్ లతో కలిసి శాసనసభ ఎన్నికలలో భాగంగా మొదటి రాండమైజేషన్ ప్రక్రియను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో భారత ఎన్నికల సంఘం ఆదేశానుసారం కేటాయించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని సిర్పూర్, ఆసిఫాబాద్ అసెంబ్లీ నియోజకవర్గాలకు భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎంలు, వి.వి పాట్లను కేటాయించడం జరుగుతుందని, 25 శాతం బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, 40 శాతం వి వి ప్యాట్లను రిజర్వులో కేటాయించడం జరుగుతుందని, ఈ ప్రక్రియ అంతా వీడియో చిత్రీకరణ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం అధికారులు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్యాలయం ఘనంగా బతుకమ్మ వేడుకలు

మధిర అక్టోబర్ 20 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపల్ కమిషనర్



రమాదేవి ఆధ్వర్యంలో ఈ రోజు బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. స్లీప్ అసెంబ్లీ ఎలెక్షన్స్ సందర్భముగా ఓటరు ప్రాముఖ్యత ఓటు హక్కు వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించే విధముగా ఫ్లగర్స్ తో తెలపడం జరిగింది.కుటుంబాలు బతుకమ్మలను వివిధ రకాల పూలతో పేర్చి రంగు రంగుల బతుకమ్మలుగా సుందరంగా పేర్చి మహిళలు కోలాటాలు ఆడి ఆనందంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ వి.వెంకటేశ్వర్లు ఎంపీడీవో, సిలార్ మెప్మా సిబ్బంది మరియు వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# సంక్షేమ, అభివృద్ధి ఫలాలు అర్హులకు అందేలా చర్యలు: జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్



మంచిర్యాల బ్యూరో, అక్టోబర్ 20, ప్రజాపాలన : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల ఫలాలు అర్హులైన లబ్ధిదారులకు అందేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో సెంట్రల్ సెక్రటేరియట్ సర్వీస్ నుండి అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్స్ ప్రొబేషనర్స్ (ఎ.ఎస్.ఓ.)లు శిక్షణా కార్యక్రమం కోసం (ఎఫ్.టి.పి.)లో భాగంగా మన జిల్లాకు వచ్చిన బృంద ప్రతినిధులతో సమావేశం నిర్వహించి జిల్లాలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలచే అమలు చేయబడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలపై అధ్యయనం చేసి పరిశీలించిన అంశాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సెంట్రల్ సెక్రటేరియట్ సర్వీస్ నుండి అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్స్ ప్రొబేషనర్స్ (ఎ.ఎస్.ఓ.)లు శిక్షణా కార్యక్రమం కోసం (ఎఫ్.టి.పి.)లో భాగంగా బృంద ప్రతినిధులు జిల్లాలోని లక్షెట్టిపేట మండలంలోని గుల్లకోట, హాజీపూర్ మండలంలోని దొనబండ, తాండూర్ మండలంలోని మాదారం, బెల్లంపల్లి మండలంలోని పాతబెల్లంపల్లి, భీమిని మండలంలోని బిట్టూర్పల్లి గ్రామ పంచాయతీలలో కొనసాగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను పరిశీలించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో సర్వశిక్షా అభియాన్ క్రింద రెండు / మూడు గ్రామాలకు ఒక ఉప కేంద్రం పని చేస్తుందని, జిల్లాలోని గ్రామాలలో ఏర్పాటు చేసిన సెగ్రిగేషన్ షెడ్లలో ఉపయోగకర వ్యర్థాల ద్వారా సేంద్రియ ఎరువు తయారు చేసి విక్రయించి ఆదాయం సమకూర్చడం జరుగుతుందని, ఈ ప్రక్రియపై ఒక డాక్యుమెంటేషన్ రూపొందించి ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. మన ఊరు - మన బడి కార్యక్రమంలో మొదటి విడతలో 248 పాఠశాలలను ఎంపిక చేసి 12 రకాల విభాగాలలో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని, గ్రీన్ చాక్ బోర్డ్, మూత్రశాలలు, శౌచాలయాలు, వంట శాలలు, భోజనశాలలు, ప్రహరీగోడ తదితర అభివృద్ధి పనలను చేపట్టడం జరిగిందని తెలిపారు. ప్రతి గ్రామంలో వైకుంఠధామం, డంపింగ్ యార్డు, నర్సరీ, క్రీడా ప్రాంగణం, పల్లెప్రకృతి వనం, బృహత్ పల్లెప్రకృతి వనం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. జాతీయ గ్రామీణ ఉ పాధిహామీ పథకంలో జిల్లాలో ఆయా గ్రామాలలో చేపడుతున్న పనుల ఆధారంగా కూలీలకు ఉపాధి కల్పించడం జరుగుతుందని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలను అర్హులైన లబ్దిదారులకు అందేలా సంబంధిత శాఖల సమన్వయంతో కార్యచరణ అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. బృంద ప్రతినిధులు మాట్లాడుతూ తమ అధ్యయనంలో భాగంగా జిల్లాలోని ఎంపిక చేయబడిన గ్రామాలలో చేపట్టిన పరిశీలన కొరకు అన్ని సదుపాయాలు కల్పించినందుకు ధన్యవాదములు తెలుపుతూ జిల్లా కలెక్టర్కు మెమోంటో అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి నరేందర్, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్రావు, జిల్లా వ్యవసాయ అధికారి కల్పన, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అసెంబ్లీ ఎన్నికల వేళ ఈసీ కీలక నిర్ణయం..

(మొదటి పేజీ తరువాయి)

డిసిపిగా సేవలు అందించారు. మూడు సంవత్సరాల క్రితం పదవీ విరమణ చెందారు. ఆ తర్వాత ఆయన్ని టాస్క్ ఫోర్స్ ఓఎస్డిగా నియమిస్తూ తెలంగాణ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. దాదాపు రెండు సంవత్సరాలగా ఈ పదవిలో పనిచేస్తున్న రాధా కిషన్ రావు పదవీకాలం గత నెల ముగిసింది. అయితే తెలంగాణ ప్రభుత్వం ఆయన పదవీకాలాన్ని మరో రెండు సంవత్సరాల పాటు పొడగిస్తూ ఆదేశాలు జారీ చేసింది. రాధా కిషన్ రావుపై కాంగ్రెస్ పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకే ఆయన్ను ఎన్నికల విధుల నుంచి తప్పిస్తూ ఈసీ ఆదేశాలిచ్చినట్లు తెలుస్తోంది. ఎన్నికల ప్రచార పర్వం వేడెక్కిన నేపథ్యంలో పోలీసు శాఖలో మరో కీలక అధికారిని బదిలీ కావడం తీవ్ర చర్చనీయంశమైంది.

షెడ్యూల్ ప్రకటించిన వెంటనే ప్రక్షాళన..

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన వెంటనే.. ప్రభుత్వ యంత్రాంగంపై కేంద్ర ఎన్నికల సంఘం ప్రక్షాళన చేపట్టడం తెలిసిందే. వారి పనితీరు, వారిపై తమకు అందిన సమాచారాన్ని పరిగణలోకి తీసుకుని 13 మంది సీపీలు, కమిషనర్లను ఈసీ అక్టోబర్ 12న బదిలీ చేసింది. అలాగే హైదరాబాద్, వరంగల్, నిజామబాద్ పోలీసు కమిషనర్లు, రవాణాశాఖ కార్యదర్శి, ఎక్సైజ్ శాఖ డైరెక్టర్, వాణిజ్య పన్నులశాఖ కమిషనర్ ఈసీ జారీ చేసిన జాబితాలో ఉన్నారు. హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్, నిజామాబాద్ సీపీ సత్యనారాయణ, వరంగల్ సీపీ రంగనాథ్‌ను సైతం బదిలీ చేసింది. సంగారెడ్డి ఎస్పీ రమణకుమార్, కామారెడ్డి ఎస్పీ శ్రీనివాసరెడ్డి, జగిత్యాల ఎస్పీ భాస్కర్, మహబూబ్‌నగర్ ఎస్పీ నర్సింహ, నాగర్ కర్నూల్ ఎస్పీ మనోహర్, జోగులాంబ గద్వాల ఎస్పీ సృజన, నారాయణపేట ఎస్పీ వెంకటేశ్వర్లు, మహబూబాబాద్ ఎస్పీ చంద్రమోహన్, భూపాలపల్లి ఎస్పీ కరుణాకర్, సూర్యాపేట ఎస్పీ రాజేంద్రప్రసాద్ బదిలీకి ఈసీ ఆదేశాలు జారీ చేసింది.

## బీసీ సీఎం! ఇదే బీజేపీ నినాదం.. నేడే కమలం జాబితా

(మొదటి పేజీ తరువాయి)

ఆ పార్టీ నేతలు, బీసీ కమిషన్‌కు రాజ్యాంగబద్ధత, కేంద్ర మంత్రివర్గంలో అత్యధిక సంఖ్యలో బీసీలకు చోటు, బీసీ కులవృత్తులకు ఆసరా కల్పించే పీఎం-విశ్వకర్మ వంటి పథకాల గురించి కూడా విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. ఇప్పుడు తెలంగాణలో అధికారం సాధించాలంటే బీసీలను మరింత ఆకట్టుకోవాల్సిందేనని, పైగా బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల్లో బీసీ నేతలకు తగినంత ప్రాధాన్యత, ప్రాతినిధ్యం దక్కడం లేదన్న ఆవేదన బీసీ వర్గాల్లో ఉన్నందున, దాన్ని తాము అనుకూలంగా మలచుకోవాలని కమలనాథులు భావిస్తున్నారు. ఈ క్రమంలో బీసీ ముఖ్యమంత్రి నినాదాన్ని సైతం తెరపైకి తీసుకురావాలన్న ఆలోచనలో కాషాయ దళపతులు ఉన్నట్టుగా తెలుస్తోంది. బీసీలతో పాటు జనాభాలో సగభాగం ఉన్న మహిళలను ఆకట్టుకునేందుకు కూడా ఆ పార్టీ ఎత్తులు వేస్తోంది. ఇప్పటికే మహిళా రిజర్వేషన్ల బిల్లును పాస్ చేసిన ఘనత తమదేనంటూ ఎలుగెత్తి చాటుకుంటున్న బీజేపీ, టికెట్ల కేటాయింపులోనూ తగినంత ప్రాతినిధ్యం, ప్రాధాన్యత కల్పించనున్నట్టు తెలుస్తోంది. బీసీలు, మహిళలకు ప్రాధాన్యతనిస్తూ అభ్యర్థుల ఎంపిక కసరత్తు జరిగినట్టు తెలిసింది. ఢిల్లీలో వరుసగా రెండ్రోజుల పాటు బీజేపీ కోర్ కమిటీ నేతలు మంతనాలు సాగించారు. తెలంగాణ రాష్ట్ర ఎన్నికల ఇంచార్జి ప్రకాశ్ జవడేకర్ నివాసంలో, పార్టీ జాతీయాధ్యక్షులు జేపీ నడ్డా నివాసంలో సమావేశాలు జరిగాయి. శుక్రవారం రాత్రి గం. 7.30కు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన బీజేపీ సెంట్రల్ ఎలక్షన్ కమిటీ సమావేశమైంది. తెలంగాణతో పాటు మధ్యప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాల అభ్యర్థుల ఎంపికపై ఈ భేటీలో చర్చించారు. ఈ మూడు రాష్ట్రాల కోర్ కమిటీ నేతలు బీజేపీ హెడ్‌క్వార్టర్స్‌లో జరిగిన భేటీలో పాల్గొన్నారు. తెలంగాణ నుంచి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డితో పాటు బండి సంజయ్, డా. కే. లక్ష్మణ్, డీకే అరుణ, ఈటల రాజేందర్ పాల్గొన్నారు. తెలంగాణ అభ్యర్థుల తొలి జాబితాలో 60-70 మంది పేర్లు ఉండవచ్చని పార్టీ వర్గాలు తెలిపాయి. ఈ భేటీ అనంతరం మూడు రాష్ట్రాల అభ్యర్థుల జాబితాలను బీజేపీ హెడ్‌క్వార్టర్స్ నుంచి విడుదల చేయనున్నారు. మధ్యప్రదేశ్‌లో ఇప్పటికే రెండు జాబితాలను విడుదల చేయగా, తాజా కసరత్తులో మరో 50 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించనున్నట్టు తెలిసింది. తెలంగాణపై జరిగిన కసరత్తులో మిత్రపక్షం జనసేనకు కూడా కొన్ని సీట్లను సర్దుబాటు చేయాలని నిర్ణయించినట్టు తెలిసింది. గతంలో జరిగిన ఎన్నికల్లో జనసేన తరఫున అభ్యర్థులను పోటీ చేయించకుండా నేరుగా బీజేపీకి ఆ పార్టీ మద్దతు ప్రకటించింది. అయితే ఈసారి తమకు కొన్ని సీట్లు కావాలని ఆ పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పట్టుబట్టినట్టు తెలిసింది. ఈ క్రమంలో బీజేపీ బలహీనంగా ఉన్న ఖమ్మం, నల్గొండ జిల్లాల్లో కొన్ని సీట్లను ఆ పార్టీకి కేటాయించనున్నట్టు తెలిసింది.

## పట్టాలెక్కిన తొలి ర్యాపిడ్‌ఎక్స్ రైలు

(మొదటి పేజీ తరువాయి)

ఈ రెండింటి మధ్య అయిదు స్టేషన్లు ఉంటాయి.

పూర్తిగా ఏసీ బోగీలే..!

నమోభారత్ రైళ్లలో అన్నీ ఏసీ బోగీలే ఉంటాయి. ప్రతి రైలులో 2 ప్లస్ 2 తరహాలో సీట్లు ఉంటాయి. నిలబడటానికి విశాలమైన ప్రదేశం, సామాన్లు ఉంచేందుకు అరలు, సీసీ టీవీ కెమెరాలు, అత్యవసర ఎగ్జిట్ మార్గాలు, లాప్‌టాప్, మొబైల్ ఛార్జింగ్ పాయింట్లు, రూట్‌మ్యాప్‌లు, దానంతట అదే నియంత్రించుకునే లైటింగ్ వ్యవస్థ ఉంటాయి.

సర్వీసుల వేళలు...

ఈ హై స్పీడ్ రైళ్లు ఉదయం 6 నుంచి రాత్రి 11 గంటల వరకు సేవలందిస్తాయి. పావుగంటకు ఒకటి చొప్పున నడుస్తాయి. తర్వాత అవసరాన్ని బట్టి అయిదు నిమిషాలకొకటి నడుపుతారు. ప్రతి రైలులో ఆరు కోచ్‌లు ఉ ంటాయి. ప్రామాణిక కోచ్‌లలో 72, ప్రీమియం తరగతిలో 62 సీట్లు చొప్పున ఉంటాయి. నిల్చుని ప్రయాణించేవారితో కలిపి ఏకకాలంలో 1,700 మంది వీటిలో వెళ్లవచ్చు.

టికెట్ ధరలు..

ప్రామాణిక కోచ్‌లలో టికెట్ ధర రూ.20-50 మధ్య, ప్రీమియం కోచ్‌లలో రూ.40-100 మధ్య ఉంటుంది. ప్రతి రైలులో ఒక కోచ్‌ను మహిళలకు కేటాయించారు. మహిళలు, దివ్యాంగులు, వయోవఅద్ధులకు ప్రతి కోచ్‌లోనూ కొన్నిసీట్లను కేటాయించారు. ప్రీమియం కోచ్‌లలో వెనుకకు వాలి కూర్చొనేలా సీట్ల అమరిక ఉ ంటుంది. కోటు, పుస్తకాలు వంటివి తగిలించుకునే ఏర్పాట్లు చేశారు. ఫుట్ రెస్ట్‌లు ఉంటాయి. ప్రీమియం కోచ్‌లో ప్రయాణికులకు సహాయపడేందుకు ఒకరు అందుబాటులో ఉంటారు. ఎనిమిది ఆర్ఆర్‌టీఎస్ కారిడార్లకుగానూ ముందుగా మూడింటిని ప్రాధాన్య ప్రాతిపదికన సిద్ధం చేస్తున్నారు.

## మధిర మండలం లో మాటూరు గ్రామంకాంగ్రెస్ పార్టీకి భారీ షాక్



మధిర రూరల్ అక్టోబర్ 20 ప్రజాపాలన ప్రతినిధి మండలం పరిధిలో మాటూరు గ్రామం లో 50 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీలోకి చేరిన వారికి పార్టీ కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మధిర నియోజక వర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి లింగాల కమల్ రాజు , రాష్ట్ర విత్తన అభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు శుక్రవారం నాడు మాటూరు లో కాంగ్రెస్ పార్టీ నుంచి బిఆర్ఎస్ పార్టీలోకి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి లింగాల కమల్ రాజు , రాష్ట్ర విత్తన అభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు చేతుల మీదుగా స్థానిక ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది పార్టీలో చేరిన వారికి బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు చేస్తున్నటువంటి అభివృద్ధి సంక్షేమ పథకాలను చూసి మధిర నియోజకవర్గ వ్యాప్తంగా పెద్ద ఎత్తున గ్రామాలలో వివిధ పార్టీల నుండి బిఆర్ఎస్ పార్టీ లో పెద్ద ఎత్తున చేరికలు జరుగుతున్నాయని దానిలో భాగంగా మాటూరు లో బిఆర్ఎస్ పార్టీలో చేరడం సంతోషకరమైన విషయమని, రాష్ట్ర ప్రభుత్వంపై, రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు చేస్తున్నటువంటి సంక్షేమ పథకాలను చూసి పెద్ద ఎత్తున బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరుగుతుందని పార్టీ లో చేరిన కొత్త వారు పాత వారు కలిసి కట్టుగా పనిచేసి మరింత పార్టీ బలోపేతానికి కృషి చేసి రానున్న ఎన్నికల్లో మధిర గడ్డపై గులాభి జెండ ఎగర వేసేల పని చేయాలని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో వివిధ హెూదాల్లో ఉన్న ప్రజాప్రతినిధులు బిఆర్ఎస్ ఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజల వద్దకే 3వరోజు ఎన్నికల ప్రచారం

**బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోవ లక్ష్మి**



ఆసిఫాబాద్ జిల్లా అక్టోబర్ 20 (ప్రజాపాలన,ప్రతినిధి) : ప్రజల వద్దకే ఆసిఫాబాద్ నియోజకవర్గం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోవ లక్ష్మి మూడవరోజు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే ఆత్రం సక్కుతో కలిసి ఆసిఫాబాద్ నియోజకవర్గం కేర మేరీ మండలం జోడేఘాట్ గ్రామంలోని కొమురం భీం విగ్రహానికి పూలమాల వేసి అక్కడి నుండే ప్రారంభించి, చిన్న పాట్నాపూర్, పెద్ద పాట్నాపూర్, బాబే జెరి, కోలం గూడా, టోకెన్, తదితర గ్రామాలలోప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అభ్యర్థి కోవ లక్ష్మి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సాధించుకుని మన ఆదివాసీల, గోండు, కోలం, లంబాడి, ఎస్సీ, ఎస్టీ,హక్కుల కొరకు వెనుకబడిన తరగతుల ప్రజలకు అనేక రకాల సంక్షేమ పథకాలు ఇచ్చిన గత సీఎం కేసీఆర్ దేనని, పోడు భూములకు పట్టాలిచ్చిన ఏకైక ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వమే అని అన్నారు. కాంగ్రెస్ 40 సంవత్సరాలు పరిపాలించి ఏ ఒక్కరికి సంక్షేమ పథకాలు రాలేదని, అభివృద్ధి జరగలేదని, కాంగ్రెస్ వాళ్ల మాటలు నమ్మొద్దు అన్నారు. కాంగ్రెస్, బిజెపి, అధికారంలోకి వస్తేతెలంగాణను ఢిల్లీకి తాకట్టు పెడతారని అన్నారు. తెలంగాణలో వచ్చేది టీఆర్ఎస్ ప్రభుత్వమే, మూడవసారి మళ్లీ కెసిఆర్ సీఎం గా వస్తారన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఉప్పల్లో కాంగ్రెస్ గెలుపు కోసం కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి ప్రచారం



మేడిపల్లి, అక్టోబర్ 20 (ప్రజాపాలన ప్రతినిధి) : ఉప్పల్ డివిజన్లో స్థానిక కార్పొరేటర్ మందముల రజిత పరమేశ్వర్ రెడ్డి కాంగ్రెస్ శ్రేణులతో కలిసి గడప గడపకు తిరుగుతూ కాంగ్రెస్ చేసిన డిక్లరేషన్ ను ప్రజలకు వివరిస్తూ తమ ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఉప్పల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రచారం చేస్తున్నారు. టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి ఆదేశాల అనుసారం గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమం ఉప్పల్లోని గణేష్ నగర్ కాలనీలో శుక్రవారం నాడు చేపట్టారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చే 6 గ్యారంటీలు ప్రజలకు వివరిస్తూ, కాంగ్రెస్ పార్టీ చేయి గుర్తుకు ఓటు వేసి పరమేశ్వర్ రెడ్డిని గెలిపించాలని కార్పొరేటర్ రజిత ప్రజలను కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు బొరంపేట కృష్ణ , ఈగ అంజయ్య, 'ఏ' బ్లాక్ ఎస్ సి సెల్ అధ్యక్షులు లింగంపల్లి రామకృష్ణ, డివిజన్ జనరల్ సెక్రటరీ తుమ్మల దేవి రెడ్డి, సుంకు శేకర్ రెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ గండు భాస్కర్, బాషా,ప్రేమ్ గౌడ్, ప్రణయ్,ఉపేందర్ గౌడ్,కన్నా,ప్రశాంత్ యాదవ్, సాయి , ఉమేష్, సుధాకర్ రెడ్డి,దేవ సహాయం, రవి ,కిరణ్,కుమార్,శివ నాయుడు ,సతీష్, రాజి రెడ్డి,రాజు,శేకర్, రవీందర్ రెడ్డి,ఆగిరి కిరణ్, వంజరి రాజు, జనార్ధన్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## యువతకు ఉపాధి కల్పనలో బిఆర్ ఎస్ ప్రభుత్వం విఫలం: మల్ రెడ్డి రంగారెడ్డి



ఇబ్రహీంపట్నం సెప్టెంబరు తేదీ 20 ప్రజాపాలన ప్రతినిధి: ఇబ్రహీంపట్నం యాచారం మండలం నందివనపర్తి గ్రామానికి చెందిన 30 మంది యువకులు వివిధ పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. వారికీ కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాధరంగా ఆహ్వానించిన టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్ రెడ్డి రంగారెడ్డి . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 10 సంవత్సరాలనుండి కెసిఆర్ ప్రభుత్వం ఉద్యోగాలు ఇవ్వకుండా యువతను మోసం చేసిన విషయాన్నీ యువత తెలుసు కున్నది కాబట్టి కాంగ్రెస్ లోకి వలసలు గా వస్తున్నారు రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వం లో యువత కు తప్పకుండ న్యాయం చేయడం జరుగుతుందని, కోరుకొని తెచ్చుకున్న తెలంగాణ లో యువతకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమం లో %ూ% బ్లాక్ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ ఎదుళ్ల పాండు రంగారెడ్డి, మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు, ఓబీసి సెల్ చైర్మన్ సుబ్బురు పాండు, మండల పార్టీ అధ్యక్షుడు మస్కు నర్సింహా, సీనియర్ నాయకులు, అమృత కేసరి సాగర్, గుండ్లపల్లి ధనరాజ్ గౌడ్, కౌన్సిలర్ కాకుమాను సునీల్,మేతరి దర్శన్, గులాం అక్బర్, మోటే శ్రీశైలం,బిక్షపతి, రామ్ నాథ్ రెడ్డి, మొహమ్మద్ గౌస్,శ్రీశైలం, శ్యామ్ లాల్, విజయ్,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కార్పొరేటర్ మద్ది యుగంధర్ రెడ్డి జన్మదిన వేడుకలు



మేడిపల్లి, అక్టోబర్ 20 (ప్రజాపాలన ప్రతినిధి) : పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 11వ డివిజన్ కార్పొరేటర్ మద్ది యుగంధర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. తన జన్మదిన సందర్భంగా రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం మద్ది యుగంధర్ రెడ్డి తన కుటుంబ సభ్యులతో కలిసి శ్రీ యాదగిరి లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తధానంతరం మేడిపల్లి లోని మాతృ అభయ అనాధాశ్రమంలో గల విద్యార్థులకు నిత్యవసర సరుకులు,నోటు పుస్తకాలు అందించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా యుగంధర్ రెడ్డి మాట్లాడుతూ వచ్చే ఎన్నికలలో మంత్రి మల్లారెడ్డి అధిక మెజార్టీతో ఘనవిజయం సాధించాలని, తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి రావాలని శ్రీ లక్ష్మీనరసింహస్వామిని వేడుకున్నానని, తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు ఈ కార్యక్రమంలో 11వ డివిజన్ నాయకులు, నాయకులు పలు కాలనీలా అధ్యక్ష కార్యదర్శులు అభిమానులు పాల్గొని మద్ది యుగంధర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# సెటిలర్ల దారి ఎటూ వైపు..?



హైదరాబాద్, అక్టోబరు 20, :తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో సెటిలర్లు కూడా కీలకంగా మారారు. ఇప్పటికే ప్రధాన పార్టీలు వాళ్లను ప్రసన్నం చేసుకునే దిశగా అడుగులు వేస్తున్నాయి. ఎన్నికలు రాగానే ఏ వర్గం వారు ఏ గట్టున ఉంటారో అనే విశ్లేషణలు, లెక్కలు మొదలవుతాయి. వీటిచుట్టూనే రాజకీయాలు తిరుగుతుంటాయి. నవంబర్ 30న జరగనున్న తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో 'సెటిలర్లు ఎటువైపు?' అనే చర్చ ప్రస్తుతం జరుగుతోంది. గ్రేటర్ హైదరాబాద్‌తోపాటు ఉమ్మడి ఖమ్మం, నల్లగొండ, నిజామాబాద్ తదితర జిల్లాల్లో దాదాపు 30 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఆంధ్రా సెటిలర్ ఓటర్లు నిర్ణయాత్మకంగా ఉండడవే దీనికి ప్రధాన కారణం.తెలంగాణ ఉద్యమంలో మొదలైన సెంటిమెంట్, సెటిలర్ల ప్రభావం ప్రతి ఎన్నికల్లోనూ ఉంటోంది. సెటిలర్ల అంశం మళ్లీ ఇప్పుడు తెరమీదకు రావడానికి ప్రధాన కారణం టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు అరెస్టుకు నిరసనగా ఎన్నడూ లేనివిధంగా ఐటి ప్రొఫెషనల్స్‌తో పాటు సెటిలర్లు రోడ్డు మీదకు వచ్చి పెద్ద ఎత్తున తమ నిరసనను తెలియజేయడం. దీనిని గ్రహించిన అన్ని రాజకీయ పార్టీలు వారి మద్దతు కూడగట్టడం కోసం పోటీపడి మరీ ఈ అరెస్టును ఖండించి సెటిలర్ల మనస్సును చూరగొనాలని చూస్తున్నారు. దీంతో సెటిలర్ల ప్రభావము, వారు ఎటువైపు మొగ్గు చూపుతారనే చర్చ, విశ్లేషణలు మరొక్కసారి తెరపైకి వచ్చాయి. హైదరాబాద్ ఒక మినీ ఇండియా. జీవనోపాధి కోసం తెలంగాణకు ప్రధానంగా హైదరాబాద్‌కు వచ్చి స్థిరపడిన వాళ్లలో ఇతర రాష్ట్రాల వారికంటే ఆంధ్ర, రాయలసీమ ప్రాంతాల నుండి వచ్చినవారే అధికంగా ఉన్నారు. హైదరాబాద్‌లో దాదాపు 10 లక్షల మంది ఐటీ ఉద్యోగులు ఉండగా వారిలో సుమారు 40 శాతం మంది ఏపీ సెటిలర్లే ఉన్నారని ఒక అంచనా. చంద్రబాబు అరెస్టను ప్రతి ఒక్కరూ ఖండిస్తున్నారు. అయితే ఈ అరెస్టుపై ఇతర రంగాలలో ఉన్న ఏపీ సెటిలర్లు సైలెంట్‌గానే ఉన్నా ఐటీ ఉద్యోగులు వారు మాత్రం ఈ అరెస్టును జీర్ణించుకోలేకపోతున్నారు. ఎన్నడూ లేని విధంగా రోడ్డెక్కి తమ నిరసనలను తెలియజేస్తూ శని, ఆదివారాల్లో వివిధ రూపాల్లో తమ ని ం న న ం తెలియజేస్తున్నారు. చంద్రబాబుకు మద్దతుగా గత కొన్ని వారాలుగా హైటెక్ సిటీ పరిసరాలలోని మాదాపూర్, గచ్చిబౌలి, మణికొండ, నానక్‌రాంగూడ ప్రాంతాలతో పాటు ఖమ్మం జిల్లాలో కూడా ఆందోళనలు జరిగాయి. చంద్రబాబుకు సంఫీ?భావంగా హైదరాబాద్ నుంచి రాజమహేంద్రవరానికి కార్ల ర్యాలీతో పాటు మెట్రో రైలు స్టేషన్‌లో నల్లదుస్తులతో చేపట్టిన నిరసనలకు మంచి స్పందన వచ్చింది. సాధారణంగా ఐటీ ఉద్యోగులు రోడ్లు ఎక్కరు. ఓట్లేయడానికి రాకుండా హాలీడే ఎంజాయ్ చేస్తారనే అపోహ ఉంటుంది. కానీ ఈ నిరసనలు చూసిన తర్వాత సెటిలర్ల ఓట్లు ఎక్కడ తమకు పడవేమోనన్న అనుమానంతో వీరి ప్రభావం ఉన్న నియోజకవర్గాల్లోని నాయకులు తమ పార్టీలతో సంబంధం లేకుండా చంద్రబాబు అరెస్టును ఖండించడం మొదలుపెట్టారు. చంద్రబాబు నాయుడు అరెస్టును ఖండించడంలో బీఆర్ఎస్‌తో పాటు కాంగ్రెస్, బిజెపి నాయకులు ఒకరికి మించి ఒకరు పోటీపడుతున్నారు. ఒకవైపు స్థానిక బీఆర్ఎస్ నాయకులు చంద్రబాబు అరెస్టును ఖండిస్తుంటే మరోవైపు ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇందుకు భిన్నంగా ఇక్కడ ర్యాలీలు చేయొద్దని చెప్పడంతో ఒక్కసారిగా పరిస్థితి వేడెక్కింది. కవిత కోసం మీరు ఢిల్లీ లో ఎందుకు నిరసన చేశారని ఆయనకు ట్విట్టర్ ద్వారా నిరసన సెగ తాకేలా చేశారు. తన వ్యాఖ్యలతో జరగబోతున్న నష్టాన్ని ముందే గుర్తించిన కేటీఆర్ నష్ట నివారణ చర్యల్లో భాగంగా 'మా దృష్టిలో రాముడంటే, కృష్ణుడంటే ఎన్టీఆరే' అని ప్రకటించి వారి కోపాన్ని చల్లార్చే ప్రయత్నం చేశారు. చంద్రబాబు అరెస్టను రాజకీయాలకు, కులమతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ ఖండిస్తున్నారు. అయితే ఈ ఒక్క కారణంగానే సెటిలర్లంతా రాబోయే ఎన్నికల్లో గంపగుత్తగా కాంగ్రెస్‌కి మద్దతివ్వబోతున్నట్లు కొంతమంది స్వయం ప్రకటిత మేధావులు వక్ర భాష్యం చెప్తున్నారు. అయితే దీనిని ఒక నోటిమాటగా చెప్పడం సబబు కాదు. తెలంగాణలో సెటిలర్ల ప్రభావం ఎలా ఉంటుందో తెలుసుకోవడానికి గత ఎన్నికల ఫలితాలను, ప్రస్తుత రాజకీయ పరిస్థితులను శాస్త్రీయంగా అధ్యయనం చేస్తే వాస్తవాలు వెలుగులోకి వస్తాయి. 2009 ఎన్నికల్లో దివంగత నేత డాక్టర్ వైఎస్. రాజశేఖర్ రెడ్డి సమైక్యవాదిగా ఉండటంతో పాటు రాష్ట్ర విభజనను వ్యతిరేకించడంతో గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో కనీవిని ఎరుగని రీతిలో కాంగ్రెస్ పార్టీ అత్యధిక సీట్లు గెలుచుకుంది. అదే ఎన్నికల్లో తెలుగుదేశం బీఆర్ఎస్‌తో పొత్తు పెట్టుకోవడాన్ని ఆంధ్రా సెటిలర్లు జీర్ణించుకోలేక తమ ఆగ్రహాన్ని ఓటు రూపంలో చూపించారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత 2014లో జరిగిన ఎన్నికల్లో టిడిపి, బిజెపితో కలిసి పోటీ చేసింది. టిడిపి బలంగా ఉన్న స్థానాల్లో సెటిలర్లు ఈ కూటమి అభ్యర్థులను గెలిపిస్తే, మిగిలిన స్థానాల్లోని సెటిలర్లు ఎలాగూ రాష్ట్రం ఏర్పడిరది కదా అన్న ఉద్దేశంతో బీఆర్ఎస్‌కి మద్దతిచ్చారు. ఉద్యమ సమయంలో సెటిలర్లపై ద్వేషపూరితమైన ప్రసంగాలు చేసిన బీఆర్ఎస్ నేతలు 2014 తర్వాత వారిని పల్లెత్తు మాట కూడా అనలేదు. ఉద్యమ సమయంలో ప్రచారం జరిగినట్టు తెలంగాణ ఏర్పడిన తర్వాత సెటిలర్లపై వివక్ష ఉంటుందని, వారిపై దాడులు జరుగుతాయనే వ్యాఖ్యలు తొమ్మిదిన్నరేళ్ల బీఆర్ఎస్ పాలనలో పటాపంచలయ్యాయి. దాంతో ఆ తర్వాత వచ్చిన జీహెచ్ఎంసీ ఎన్నికలతో పాటు 2018 అసెంబ్లీ ఎన్నికల్లోనూ, సెటిలర్లు అత్యధిక శాతం బీఆర్ఎస్‌కు అండగా నిలబడి ఆ పార్టీ విజయంలో భాగస్వాములయ్యారు. చంద్రబాబు అరెస్టు వెనుక బిజెపి హస్తం కూడా ఉందని సెటిలర్లు ముఖ్యంగా తెలుగుదేశం పార్టీ మద్దతుదారులు గాఢంగా నమ్ముతున్నారు. వైఎస్ఆర్‌సిపి అధినేతతోపాటు ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఈ మరక బిజెపికి అంటించడంలో సఫలీకృతమయ్యారు. ఈ మరక అంటించుకోవడంలో బిజెపి అనుసరించిన వ్యూహాత్మక వైఫల్యం కూడా ఉంది. ఎంకి పెళ్లి సుబ్బి చావుకొచ్చినట్టు చంద్రబాబు అరెస్టు తెలంగాణలో బిజెపికి నష్టం చేకూరుస్తోంది. సెటిలర్ల ఓట్లు కోల్పోతున్నామనే భావనతోనే, వారిని సంతృప్తి పరిచి బిజెపి వైపు తిప్పుకునేందుకు, తద్వారా రాజకీయంగా తెలంగాణలో లబ్ధిపొందడం కోసమే కేంద్ర హోం మంత్రి అమిత్‌షా టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్‌కు తమతో భేటీకి అవకాశం కల్పించారు. చేతులు కాలాక ఆకులు పట్టుకుంటే ఏం లాభం? ఈ భేటీ సందర్భంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల అధ్యక్షులు ఉండటమే బిజెపి రాజకీయంగా చేసిన వ్యూహాత్మక తప్పిదం. వారు ఆ సమావేశంలో ఉండటవే కాకుండా ఆ భేటీ తరువాత ఆంధ్రప్రదేశ్ బిజెపి అధ్యక్షురాలు పురందేశ్వరి చేసిన ట్వీట్ కారణంగా బిజెపిపై మరింత అనుమానాలు బలపడుతున్నాయి. గుమ్మడి కాయల దొంగ అంటే భుజాలు తడుముకున్నట్టు అనే సామెత ఆమె చేసిన ట్వీట్ ద్వారా తేటతెల్లమవుతోంది. అరెస్టు వెనుక బిజెపి హస్తం ఉంటే అమిత్‌షా, లోకేశ్‌కి ఎందుకు అపాయింట్‌మెంట్ ఇస్తారు?'' అంటూ ముగ్గురూ అమిత్‌షాతో చర్చిస్తున్న ఫొటోను ఏపీ బిజెపి అధ్యక్షురాలు పురందేశ్వరి ట్వీట్ చేసి పిన్ చేయడం దీనికి నిదర్శనం. సెటిలర్లు, టిడిపి మద్దతుదారులు చంద్రబాబు అరెస్టు వెనక వైఎస్సార్సీపీని ప్రథమ ముద్దాయిగా, రెండవ ముద్దాయిగా బిజెపిని చూస్తున్నారు. వైఎస్సార్సీపీ తెలంగాణలో పోటీ చేయడం లేదు కాబట్టి వారికి ఇక్కడొచ్చే నష్టం లేమీ లేదు. అయితే ఇక్కడ ప్రధాన పార్టీలలో ఒకటైన బిజెపిని మాత్రం శిక్షించాలని సెటిలర్లు, టిడిపి మద్దతుదారులు భావిస్తున్నారు. చంద్రబాబు ఎపిసోడ్ నేపథ్యంలో బిజెపి తలకిందులు తపస్సు చేసినా సెటిలర్లు, టిడిపి ప్రధాన మద్దతుదారుల మనసు గెలుచుకోవడం అసాధ్యమని క్షేత్రస్థాయి పరిస్థితులు తేటతెల్లం చేస్తున్నాయి. దీంతో ఇక సెటిలర్లకు, టిడిపి ప్రధాన మద్దతుదారులకు బీఆర్ఎస్, కాంగ్రెస్ మాత్రమే ఆప్షన్‌గా ఉన్నాయి. సెటిలర్లు పొద్దు తిరుగుడు పువ్వుల్లాంటి వారు. అధికారం ఎటువైపు ఉంటుందో, సెటిలర్లూ అటువైపే తిరుగుతుంటారు. తమకు ఎవరు రక్షణ కల్పిస్తారు? తమ ఉద్యోగ, వ్యాపార అవకాశాలకు ఎవరు అండగా నిలబడుతారు? అని ఆలోచించుకుని అధికారంలోకి వచ్చే పార్టీకే సెటిలర్లు మద్దతిస్తారు. ఈ నేపథ్యంలో క్షేత్రస్థాయిలో పరిస్థితులను పరిశీలిస్తే సెటిలర్లంతా ఏకపక్షంగా బీఆర్ఎస్‌కు లేదా కాంగ్రెస్ పార్టీకి మద్దతిచ్చే పరిస్థితి లేదు. ఎన్నికలు సమీపించేకొద్దీ దీనిపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

## అక్రమ మద్యం నివారించడానికి సమాచారం ఇవ్వండి: జిల్లా ఎక్సైజ్ అధికారి జ్యోతి కిరణ్



ఆసిఫాబాద్ జిల్లా అక్టోబర్ 20 (ప్రజాపాలన,ప్రతినిధి) : వచ్చే శాసనసభ ఎన్నికల నిర్వహణ సన్నద్ధంలో భాగంగా జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో అక్రమ మద్యం నివారించడానికి టోల్ ఫ్రీ నెంబర్ కు ఎవరైనా సమాచారాన్ని అందించాలని జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారి జ్యోతి కిరణ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అక్రమ మద్యానికి సంబంధించిన సమాచారాన్ని ఇవ్వడానికి, ఫిర్యాదులు చేయుడానికి, ప్రత్యేక నెంబర్ ను కేటాయించినట్లు తెలిపారు. జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారి నెం 08733 293933, కాగజ్ నగర్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ కార్యాలయం నెం 87126 58784, ఆసిఫాబాద్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ నెం 87126 58783, కు తక్షణమే సమాచారం అందించి అక్రమ మద్యాన్ని అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.

## ఇర్ఫాన్ రాసిన ఎన్నికల ప్రచార పాట సిడి ఆవిష్కరణ: జేడ్పీ చైర్ పర్సన్ కోవ లక్ష్మి



ఆసిఫాబాద్ జిల్లా అక్టోబర్ 20 (ప్రజాపాలన,ప్రతినిధి) : ఆసిఫాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, ప్రస్తుత జెడ్పి చైర్ పర్సన్ కోవ లక్ష్మి పై, అభిమానంతో "తెలంగాణ ఉద్యమకారుడు, పార్టీ నాయకుడు ఇర్ఫన్" రాసి పాడిన పాట సిడిని శుక్రవారం జిల్లా కేంద్రంలోని కోవ లక్ష్మి నివాసంలో పాట సిడిని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్మన్ మాట్లాడుతూ కళాకారుడితో బీఆర్ఎస్ పార్టీతో ఉన్న సంబంధం విడదీయరాని బంధమని గుర్తు చేశారు. ఉద్యమ సమయం నుండి గాయకులు, కళాకారులు, బీఆర్ఎస్ వెన్నంటే ఉన్నారని తెలిపారు. భవిష్యత్తులో కూడా పార్టీ చేసే అభివృద్ధిలో గాయకుల పాత్ర ఎంతో కీలకమని తెలిపారు. తమపై ఉన్న అభిమానంతో ఎన్నికల ప్రచారం కోసం పాట రాసి, పాడటం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు శ్రీధర్, జాకీర్, తదితరులు పాల్గొన్నారు.

## ఫోన్ వెతికిపెట్టి బాధితులకు అప్పగించిన పోలీసులు



శంకరపట్నం అక్టోబర్ 20 ప్రజాపాలన రిపోర్టర్: శంకరపట్నం మండలం తాడికల్ గ్రామానికి చెందిన మొలుగూరి మంజుల అనే మహిళ కొద్దిరోజుల క్రితం పదివేల రూపాయల విలువ చేసే తన మొబైల్ ఫోన్ ను పోగొట్టుకోగా సీఈఐఆర్ వెబ్సైట్ ద్వారా కేశవపట్నం పోలీసులు ఆ ఫోన్ ని వెతికి పట్టుకొని శుక్రవారం బాధితురాలికి అప్పగించారు. అలాగే కేశవపట్నం గ్రామానికి చెందిన రాచర్ల సమ్మయ్య కూడా తన ఫోన్ నీ పోగొట్టుకోగా పోలీసులు వెతికి పట్టుకొని కేశవపట్నం పోలీస్ సబ్ ఇన్‌స్పెక్టర్ పాకాల లక్ష్మా రెడ్డి బాధితుడికి శుక్రవారం ఫోన్ ని అప్పగించారు.


**హిందుస్తాన్ బయో సైన్సెస్ లిమిటెడ్**
ప్లాట్ నెం. 31, సాగర్ సొసైటీ, రోడ్డు నెం.2, బంజారాహిల్స్, హైదరాబాద్-500034,
ఇండియా, ఫోన్: 040-23555161, 23555181, ఫ్యాక్స్: 040-40205171,
వెబ్‌సైట్: www.hindustanbiosciences.in,
ఇ-మెయిల్: pharma.hindustanbio@gmail.com, CIN: L26942TG1991PLC013564

**నోటీస్**

విషయం: సెబి (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ మరియు డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015లోని రెగ్యులేషన్ 29(1)(ఎ) క్రింద బోర్డు సమావేశం వర్తమానం
యూనిట్: హిందుస్తాన్ బయో సైన్సెస్ లిమిటెడ్ (స్క్రిప్ కోడ్: 532041)

పై విషయానికి రిఫరెన్స్‌గా ఎక్స్ఛేంజికి ఇలా తెలియజేయబడుతుంది. దిగువ వాటిని పరిశీలించేందుకు మెస్సర్స్ హిందుస్తాన్ బయో సైన్సెస్ లిమిటెడ్ డైరెక్టర్ల బోర్డు సమావేశం మంగళవారం 31 అక్టోబర్, 2023న మధ్యాహ్నం 02.00 గం.లకు ప్లాట్ నెం.31, సాగర్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ, రోడ్డు నెం.2, బంజారాహిల్స్, హైదరాబాద్-500034లోని కంపెనీ నమోదిత కార్యాలయంలో జరుగుతుంది.

1. 30-09-2023తో ముగిసిన మూడు నెలల కాలానికి కంపెనీ యొక్క ఆడిట్ కాని ఆర్థిక ఫలితాలు.
2. 30-09-2023తో ముగిసిన మూడు నెలల కాలానికి పరిమితం చేయబడిన సమీక్ష నివేదిక.
3. అడిషనల్ డైరెక్టర్ నియామకం (నాన్-ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్).
4. అడిషనల్ డైరెక్టర్ నియామకం (ఇండిపెండెంట్ డైరెక్టర్).
5. సిఎఫ్ఓ నియామకం.
6. అధ్యక్షుని అనుమతితో ఏ ఇతర వ్యవహారమైనా.

హిందుస్తాన్ బయోసైన్సెస్ లిమిటెడ్ తరపున
సం/-
వెంకట రమణ మోహన్ రాజు జంపెన
మేనేజింగ్ డైరెక్టర్
(DIN:00060800)

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

## సంపాదకీయం

**శనివారం 21,అక్టోబరు 2023**

## యూదులే రక్తచరిత్రను మరిస్తే?

ప్రపంచ చరిత్రలో కనీవినీ ఎరుగని దారుణాలకు, ఊచకోతలకు గురైన బాధితులు ఎవరైనా ఉన్నారంటే యూదులనే అనుకోవాలి. యూరప్‌లో 1933 నాటికి 95 లక్షల మంది యూదులు ఉంటే 1945 వచ్చే సరికి అందులో 60 లక్షల మంది నాజీల అకృత్యాలకు బలైపోయారు. ఎందరో మహామహా మేధావులకు, ఆలోచనా పరులకు నిలయమై యూరోపియన్ నాగరికతలో అగ్రభాగాన నిలిచిన జర్మనీలో తమను వెంటాడి, వేటాడి చంపుతారని హిట్లర్ అధికారంలోకి వచ్చిన తొలిరోజుల్లో యూదులే నమ్మలేదు. కించిత్తు కనికరం లేకుండా 10 లక్షలకు పైగా పిల్లలనూ చంపేశారు. మట్టి కందకాల అంచున వరసగా నిలబెట్టి 14 లక్షల మందిని పిట్టల్లా కాల్చేశారు. ప్రాణాంతక విషవాయువులను గదుల్లోకి పంపి లక్షల మంది ఉసురుతీశారు. వేల ఏళ్ల చరిత్ర కలిగి, ప్రపంచంలో తొలి ఏకేశ్వర మతాన్ని సృష్టించుకుని, ఏ దేశం వెళ్లినా తమ విశిష్టతను కాపాడుకోటానికి ఎంతో ప్రాధాన్యం ఇచ్చిన యూదు జాతిని సమూలంగా పెకలించటానికి నాజీలు నిర్ణయించటం ఒక మహా దారుణంగా మనమందరం భావిస్తాం. ఇక మేధావులు, శాస్త్రవేత్తలు, తత్వవేత్తల విషయంలో యూదులకు సాటివచ్చే వారి సంఖ్య చాలా తక్కువని చెప్పాలి. అందరికీ సుపరిచితులైన కాల్ మార్క్స్, సిగ్మండ్ ఫ్రాయిడ్, అల్బర్ట్ ఐన్‌స్టెయిన్, నోమ్ చామ్‌స్కీ, ఎరిక్‌ఫ్రాం, ట్రాట్స్కీ, స్టీవన్ స్పీల్‌బర్గ్, మార్క్సబోన్, నీల్స్ బో, అపన్‌హైమర్ (ఫిజిక్స్), గ్రెగర్ మెండల్, స్పినోజా... ఇట్లా ఎందరి గురించో చెప్పుకుంటూ పోవచ్చు. ఒక శాతం ప్రపంచ జనాభాలో వందో వంతు కూడా లేని యూదులకు కిందటి శతాబ్దపు నోబెల్ బహుమతుల్లో 18 శాతం లభించాయి. మానవ జ్ఞానాన్ని ఎన్నో మెట్లు ఎక్కించిన యూదు మేధావులు నాజీల యుగంలో ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని బతికారు. వెళ్లగలిగిన వారు ఇతర దేశాలకు తరలిపోయారు. వెళ్లలేని అత్యుత్తమ ప్రతిభావంతులు బలైపోయారు. ఒక జన సమూహంగా యూదులను దారుణ విద్వేష బాధితులుగా చరిత్రకారులు వర్ణించారు. అలాంటి బాధిత జాతి... మరో జాతిని ఘోర బాధిత జాతిగా మార్చే చర్యలకు పాల్పడదని సహజంగా భావిస్తాం. అనుభవించిన అకృత్యాలనూ, దారుణాలను నిత్యమననం చేసుకునే జాతి.. చాలా మానవతతో వ్యవహరిస్తుందని ఆశిస్తాం. కానీ పాలస్తీనా విషయంలో ఇజ్రాయెల్ దశాబ్దాలుగా అనుసరిస్తున్న ధోరణి చూస్తుంటే బాధిత జాతి ప్రదర్శించాల్సిన మానవతా లక్షణాలేవి మనకు కనపడవు. తమంత దీటుగా సుదీర్ఘ చరిత్ర కలిగిన మరో జాతిని.. సొంత భూభాగం నుంచి అన్ని విధాలుగా పెకలించి వేస్తున్న బీభత్స దృశ్యమే మనకు కనపడుతుంది. తమకు ప్రమేయంలేని చారిత్రక దారుణాలకు, అగ్ర రాజ్యాల రాజకీయ, ఆర్థిక ప్రయోజనాలకు పాలస్తీనా పౌరులు భారీ మూల్యం చెల్లిస్తున్నారు. హమాస్ ఉగ్రవాదులు పేల్చిన రాకెట్లతో ఇజ్రాయెల్‌లో జరిగిన దారుణ ప్రాణనష్టం, దానికి ప్రతిగా గాజాపై సాగుతున్న దాడులతో చరిత్ర పునరావృతం అవుతోంది తప్ప సమస్య పరిష్కారం కోసం అడుగులు పడటం లేదు.యూదులను అంతం చేయటానికి హిట్లర్ పూనుకోవటం నిజం. దానికో నేపథ్యమూ ఉంది. క్రైస్తవ సంస్కృతిలోనే యూదు వ్యతిరేకత వందల ఏళ్ల నుంచి ఉంది. అందుకే యూరప్‌లో యూదులపై జరిగిన అకృత్యాలు ఆసియా, ఆఫ్రికాల్లో అంతగా కనపడవు. 1850ల తర్వాత తూర్పు, మధ్య యూరప్‌లో యూదులపై దాడులు, హత్యాకాండలు బాగా మొదలయ్యాయి. మధ్యయుగం నాటి ముస్లిం రాజ్యాల్లో యూదుల భద్రత విషయంలో సమస్యలు ఎక్కువగా ఉండేవి కావు. అనేక వృత్తుల్లో స్వేచ్ఛగా ప్రవేశించేవారు. వ్యాపారాలు చేసేవారు. కొన్నిచోట్ల ఉన్నత పదవులను సైతం చేపట్టారు. యూరప్‌లో వీటన్నిటిపై వివిధ స్థాయిల్లో నిషేధాలు ఉండేవి. యూదులపై విద్వేషానికి 1492 సంవత్సరాన్ని కొండగుర్తుగా చెప్పుకోవచ్చు. స్పెయిన్ దక్షిణ ప్రాంతం ఆనాడు ముస్లిం పాలన కింద ఉండేది. 1492లో అక్కడి ముస్లిం రాజ్యాన్ని ఓడించిన తర్వాత దాదాపు లక్షమంది యూదులను యూరప్ నుంచి బహిష్కరించారు. మరో రెండు లక్షల మందిని బలవంతంగా క్రైస్తవంలోకి మార్చారు. వందల ఏళ్లుగా సాగుతున్న ఈ విద్వేషాల నేపథ్యంలో తమకు సొంత దేశం కావాలనే భావన యూదు మేధావుల్లో ఊపిరి పోసుకుంది. అదే ప్రధాన లక్ష్యంగా జైయనిజం అనేది పుట్టుకొచ్చింది. మొదటి జైయనిస్టు మహాసభ (1897) నాటి నుంచి పాలస్తీనాలో తమకు ప్రత్యేక దేశం ఏర్పాటు డిమాండుతో ప్రయత్నాలు మొదలు పెట్టారు. వందల ఏళ్ల నాడు అనేక దేశాలకు వలస పోయినా తాము ప్రస్తుత ఇజ్రాయెల్%--%పాలస్తీనా ప్రాంతం నుంచి వచ్చామన్న చారిత్రక స్పృహ యూదుల్లో ఎక్కువగా ఉండేది. యూరప్ అనుభవాలతో తమ చరిత్రను గట్టిగానే గుర్తు ఉంచుకున్నారు. ఎక్కడైనా చరిత్ర అవసరం బాధితులకే ఎక్కువగా ఉంటుంది. పాలస్తీనా అరబ్బులది ఆ పరిస్థితి కాదు. వారు పెద్దగా వలసలు పోలేదు. వ్యవసాయం, వృత్తులతో స్థానికంగా జీవనాన్ని సాగించారు. పాలస్తీనాతో పాటు చుట్టుపక్కలున్న ముస్లిం ప్రాంతాలన్నీ ఆనాడు టర్కీ సామ్రాజ్యంలో భాగంగా ఉండేవి. వలసలు రావటానికి పరిమితులు ఉండేవి. కానీ జైయనిజం ప్రచారం ఉధృతం అవుతున్న కొద్దీ యూదులు మెల్లగా పాలస్తీనాకు చేరుకోవటం మొదలుపెట్టారు. 1881 నాటికి 24000 మంది యూదులు పాలస్తీనాలో ఉంటే 1914 నాటికి ఆ సంఖ్య 85000కు చేరుకుంది. స్థానిక అరబ్బుల్లో ఆందోళన మొదలైంది. అప్పటికే మొదటి ప్రపంచ యుద్ధం మొదలైంది. 1918 కల్లా బ్రిటన్ మిత్ర రాజ్యాల విజయం దాదాపుగా ఖాయమైంది. జర్మనీతో జతకట్టిన టర్కీ సామ్రాజ్యం కుప్పకూలే పరిస్థితి వచ్చింది. సామ్రాజ్యంలో విశిష్టతలు కలిగిన ప్రాంతాలు, జాతులు స్వాతంత్ర్యాన్ని ప్రకటించుకోటానికి సిద్ధంగా ఉన్నాయి. ఈ నేపథ్యంలో బ్రిటీష్ విదేశాంగ మంత్రి ఎ.జె.బాలఫర్ యూదులకు ప్రత్యేక రాజ్యం ఏర్పాటు చేసే ప్రతిపాదన ఉందని ప్రకటించారు. ఆ తర్వాత మిత్ర రాజ్యాలూ దీనికి సమ్మతించాయి. యుద్ధానంతరం ఏర్పడిన లీగ్ అఫ్ నేషన్స్ పాలస్తీనా పాలనాధికారాన్ని బ్రిటన్‌కు అప్పగించింది. 1948 వరకూ అది కొనసాగింది. ఈ సమయంలోనే యూదులు విపరీతంగా పాలస్తీనాకు వలస వచ్చారు. అవసరానికి మించి వీరికి బ్రిటిష్ యంత్రాంగం భూములను కట్టబెట్టింది. స్థానిక రైతులు భూములు, ఉపాధి కోల్పోయారు. యూదులు స్థాపించిన పరిశ్రమల్లో స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వలేదు. అరబ్బులతో సహజీవనం చేసి ఆర్థిక కార్యక్రమాల్లో వారు పాలుపంచుకునే విధంగా యూదులు వ్యవహరించలేదు. 1948 మే నెలలో ఇజ్రాయెల్‌ని స్వతంత్ర దేశంగా ప్రకటించుకున్న నాటికి యూదుల సంఖ్య పాలస్తీనాలో దాదాపు ఏడు లక్షలకు చేరింది. జనాభాలో మూడో వంతు యూదులయ్యారు. అంతకు కొన్నాళ్లకు ముందు బ్రిటన్ ప్రభుత్వం నియమించిన పీల్ కమిషన్ మూడో వంతు భూభాగంలో యూదు రాజ్యం ఏర్పాటు చేస్తే సరిపోతుందని సూచిస్తే యూదులు ససేమిరా అన్నారు. ఇరు పక్షాలకు అధికారం ఉండేలా ఫెడరల్ తరహా ప్రభుత్వం గురించి ప్రతిపాదిస్తే దానికీ అంగీకరించలేదు. చివరికి ఐరాసకు బ్రిటన్ సమస్యను నివేదించింది. 56 శాతం భూభాగంతో ఇజ్రాయెల్ ఏర్పాటు చేయాలని ఐరాస తీర్మానించింది. మూడు మతాలకు పవిత్ర స్థలమైన జెరూసలెంకు ప్రత్యేక ప్రతిపత్తిని నిర్దేశించింది.

# ఎన్నికల మ్యానిఫెస్టోలో లేని ఉపాధి కల్పన

కాంగ్రెస్, బిఆర్ఎస్ ఎన్నికల ప్రణాళికలను విడుదల చేశాయి. బిజెపి ఎన్నికల ప్రణాళిక వీటికి భిన్నంగా ఏమీ ఉండదు. ఆయా ప్రధాన పార్టీలు ఎన్నికల ప్రణాళికలో పేర్లు వేరైనప్పటికీ సామాన్య అంశాలు చాలా ఉన్నాయి. ఆసరా పథకం, సబ్సిడీ పై గ్యాస్ సిలిండర్, రైతుబంధు, కళ్యాణలక్ష్మి, స్వంత ఇల్లు మొదలైనవి వీటిలోని సామాన్య అంశాలు. ఉపాధి కల్పన గురించి ప్రత్యేక శ్రద్ధ, ఆసక్తి ఈ ప్రణాళికల్లో లేవు. ఓటర్లకు ఆకర్షణీయంగా ఓట్లు వేయించుకోవడానికి పరిమితమైన సంక్షేమ పథకాలు బడ్జెట్ల కేటాయింపు వీటిలల్లో కనపడుతుంది. పదేళ్ళక్రితం లక్షలాది మంది విద్యార్థులు, యువకులు ఉద్యోగాల కోసం ఎదురుచూశారు. ఈ పదేళ్ళలో అలా చూసేవాళ్ళు రెట్టింపయ్యారు. అయినా వీరి గురించి ఎన్నికల ప్రణాళికల్లో శ్రద్ధ లేదు. కుల వృత్తులవారీగా చేపడుతున్న పథకాలు అవి విద్యావంతులకు సంబంధించినవి కావు. విద్యావంతులైన బీసీ, ఎస్సీ, ఎస్టీలకు ఉపాధికల్పన కోసం చిన్నకారు పరిశ్రమలు, వ్యాపారాలు, ట్యాక్సీ సర్వీసు సెక్టార్ లోన్ల గురించి ఊసే లేదు. ఐదారేళ్ళుగా వీటికి బడ్జెట్లే లేవు. వ్యవసాయంలో రైతుబంధు పేరిట, రుణాల మాఫీ పేరిట లక్ష కోట్లకు పైగా ప్రజల ధనం ఇచ్చేశారు. కానీ చేతివృత్తులు చేసుకుంటున్న బీసీ, ఎస్సీ, ఎస్టీ కులాల వారికి బడ్జెట్లో ప్రాధాన్యత ఇవ్వలేదు. రైతు రుణమాఫీ అని మాట్లాడుతుంటారు. ఉత్పత్తి కులాల, సేవా కులాల రుణమాఫీ ఊసే లేదు. ఆత్మహత్యలు ఆగిపోవడం లేదు. ఐదెకరాల లోపు రైతులకు రైతుబంధు అవసరమే. కొంత రుణమాఫీ అవసరమే. ఐదెకరాల పైన కుటుంబాలకు, బూపట్టా దారులకు రైతుబంధు, రుణమాఫీ అనవసరం. వీటిని ఇచ్చి వారిని లక్షాధికారులను చేస్తున్నారు. ఎవరబ్బ సొమ్మని వీరికి ఇస్తున్నారు. కనీసం ఆ భూమి దున్నే కౌలుదారులకు రైతుబంధు, రుణమాఫీ నిరాకరిస్తున్నారు. దీనివల్ల జరిగే నష్టాలు ఎన్నో. 50 యేళుళ్ళగా అనేక పార్టీలు ఉద్యమాలు చేసి వ్యవసాయ భూములను సాధించుకున్న పేదలు రైతుబంధు వల్ల భూములు కోల్పోయారు. ధరణి అనే కొత్త విధానం ఒక మోసపూరితమైన పథకం. 40 శాతం భూములు కిరికిరిలో పడడమే ఇది ఎంత మోసపూరితమో తెలుపుతుంది. దీంట్లో భూమి మీద దున్నుకుంటున్న అనుభవదారు కాలమ్, కౌలుదారు కాలమ్ తీసేశారు. ఇందులో ఒక పెద్ద మోసం ఉంది. దీనివల్ల లక్షలాది ఎకరాలు పేద ప్రజల నుండి తిరిగి భూస్వాముల పరమయ్యాయి. ఎందుకంటే ఉద్యమం చేసి దున్నుకున్న భూములు, అనుభవదారు కాలమ్ కిందే ఉండేవి. ఈ విషయం పట్ల వామపక్షాలు, నక్సలైట్లు, మావోయిస్టులు కూడా మాట్లాడకపోవడం చాలా విషాదకరమైన విషయం. ధరణిని, రైతుబంధు విధానాన్ని, రుణమాఫీ విధానాన్ని వెంటనే రద్దు చేయడం అవసరం. పాత విధానంలోకి తిరిగి రికార్డులను మార్చడం అవసరం. గ్రామ పంచాయితీ స్థాయిలో కలెక్టర్ ఆధ్వర్యంలో సభలు నిర్వహించి ఎవరి భూములు ఎవరియో, ఎవరు దున్నుకుంటున్నారో వారికే కేటాయించడం ద్వారా సామాజిక సంఘర్షణ, సామాజిక అసమానతలు నిర్మూలించడం అవసరం. ఆంధ్రాలో కౌలుదారులకు రైతుబంధు ఇస్తున్నప్పటికీ తెలంగాణాలో ఇవ్వకపోవడంలో గల మోసమేమిటంటే రైతుబంధు, ధరణి ద్వారా కమ్యూనిస్టులు, నక్సలైట్లు దశాబ్దాలుగా ఎన్నో ఉద్యమాలు చేసి, రాళ్ళు రప్పల భూమిని సాగుయోగ్యం చేసుకున్న తర్వాత ఆ భూమిని అప్పనంగా ప్రభుత్వం, భూస్వాములు కైంకర్యం చేసుకోవడానికి ఉపయోగపడుతున్నది. అసలు లక్ష్యం ఇదే. ఒక్క కలం పోటుతో లక్షలాది రైతాంగం ఉద్యమాల ఫలాలను నీరుగార్చి వమ్ము చేసిన గొప్ప మోసపూరిత పథకం రైతుబంధు, ధరణి. ప్రభుత్వ ఉద్యోగాలు పరిమితం. వాటిని కూడా సరిగా నింపడం లేదు. నిరుద్యోగ భృతి జాడ లేదు. ఆసరా పథకం మూడు వేలు, ఐదు వేలు ఇచ్చినట్టుగా కూడా నిరుద్యోగులు





పనికిరావడం లేదు. విద్యావంతులు అంతా సంఘటితంగా, అసంఘటితంగా ఉండిపోతున్నారు. వారిని పట్టించుకునేవారే లేరు. ముప్పై లక్షలమంది నిరుద్యోగులుగా ఉద్యోగాల కోసం నమోదు చేసుకున్నారు. ఇందులో చాలామేరకు ఇతర ఉద్యోగాలు చేస్తున్నవారే అని కేటిఆర్ ఒక ఇంటర్వ్యూలో అన్నారు. అది నిజమే. అయితే అర్హతకు తగిన ఉద్యోగం, ఉపాధి కోసం ప్రతి ఒక్కరు తన్లాడతారు. దానికి చేయూతనివ్వడం ప్రభుత్వం యొక్క సమాజం యొక్క బాధ్యత. ఉన్నత విద్యావంతులు పిడుకలు చేసుకొని, బజ్జీలు చేసుకొని, ఇడ్లీలు చేసుకొని బతుకవచ్చు అని చెప్పే మాట హాస్యాస్పదమైనది. విద్య అర్హతకు సరియైనటువంటి కల్పనే సమాజం ఎదగడానికి, సంపద పెరగడానికి తోడ్పడుతుంది. కేంద్ర నాయకులకు, రాష్ట్ర నాయకులకు ఈ విషయం తోచకపోవడం విషాదకరమైన విషయం. ఎన్ని ఆకర్షణీయ పథకాలు పెట్టినా చాలా సెక్షన్లు ఈ పథకాల వెలుపలే ఉండిపోయాయి. ఉదాహరణకు ఆటో డ్రైవర్లు, కారు డ్రైవర్లు ఓన్ యువర్ ఆటో, ఓన్ యువర్ క్యాబ్ స్కీమ్‌తో సహకరిస్తే పదిహేను లక్షలమంది డ్రైవర్లకు ఆదాయం రెట్టింపవుతుంది. ఇండ్లల్లో పనిచేసే మహిళా కార్మికులు రోజుకు మూడు, నాలుగు ఇండ్లల్లో పనిచేస్తారు. వారికి ఇచ్చే వేతనం అతి తక్కువ. రాష్ట్రంలో పదిలక్షల మంది మహిళా పనిమనుషులున్నారు. వీరికి ఆసరా పథకం ఇవ్వాలని ఎవరికీ తోచడం లేదు. కనీసం వారికొక గుర్తింపు కార్డు, ప్రావిడెంట్ ఫండ్ పెట్టాలని కూడా తోచడం లేదు. బీడీ ఆకు తెంపే గిరిజనులు, వెనుకబడిన ప్రాంతాల ప్రజలకు రావాల్సిన బోనస్‌లు, చేయూత గురించి చర్చే లేదు. ఐదు లక్షలమంది యేడాదిలో మూడు నెలలు పని చేసినా, యేడాదికి సరిపోయే ఆధాయం నగదు సంపాదించుకునే మార్గాల్లో ఇదే ప్రధానమైంది. వారి ఊసే లేదు. 2004 నుంచి గత ఇరవై యేళ్ళుగా లక్షలాది విద్యార్థులు, యువకులు తెలంగాణ రాష్ట్రం వస్తే ఉపాధి, ఉద్యోగాలు లభిస్తాయి అని అనుకున్నారు. వారి ఆశలు నెరవేరలేదు. పిహెచ్‌డి చేసినవాళ్ళు పోలీసు ఉద్యోగాలకు అప్లయ్ చేశారు. ఇదీ మన దుస్థితి. అన్ని యూనివర్శిటీలలో 75 శాతం దాకా అధ్యాపకులే లేరు. కనీసం 30 వేలమందికి లెక్చరర్లుగా, రీడర్లుగా అవకాశాలు ఉన్నాయి. దాంతోపాటుగా కొత్త కోర్సులు ప్రవేశపెట్టడం ద్వారా ఉపాధికల్పన పెరుగుతుంది.

గల్ఫ్‌లో 35 లక్షలమంది ఉపాధి పొందారు. పొందుతున్నారు. అనగా సుమారు కోటిమంది ప్రత్యక్షంగా, పరోక్షంగా ఈ వలసలపై ఆధారపడి బతుకుతున్నారు. వీరి సంక్షేమం కోసం ప్రత్యేకమైన ప్రణాళికలేమీ లేవు. వారు తెచ్చే విదేశీమారక ద్రవ్యం కేంద్రానికి, రాష్ట్రానికి ఎంతగానో ఉపయోగపడుతున్నది. అందులో సగమైనా, పావు వంతైనా వీరి సంక్షేమం కోసం, వీరి కుటుంబాల అభ్యున్నతి కోసం, జీవనభద్రత కోసం అక్కడికి వెళ్లివచ్చిన తర్వాత నూతన ఉపాధి, నైపుణ్యాలు సాధించుకోవడం కోసం ప్రత్యేక శిక్షణ, చేయూత, సబ్సిడీ మొదలైనవి వాటి గురించిన ఆలోచనే లేదు. కేరళలో ఈ విషయంలో కొంత చేస్తున్నారు. అది కూడా రాష్ట్రంలో చేయడంలేదు. ఎందువల్ల? ఎందువల్లంటే వీరంతా బీసీ, ఎస్సీ, ఎస్టీలు. పేదలు. ఈ విషయానికి వస్తే మొత్తం ఎన్నికల ప్రణాళికలో బీసీ, ఎస్సీ, ఎస్టీల పట్ల నిర్లక్ష్యమే కనపడుతుంది. రైతుబంధు బీసీల కోసం పెట్టింది కాదు. ఇలా ఎన్నైనా చెప్పవచ్చు. పట్టణాల అభివృద్ధి, వికేంద్రీకృత అభివృద్ధిలో భాగంగా ప్రతి పట్టణానికి రింగు రోడ్డు, ఒక పారిశ్రామిక వాడ, అక్కడ ఉపాధి కల్పన అనే ఊసే లేదు. దీని ద్వారా వలసలను అరికట్టవచ్చు. చేపల కోసం చెరువులను, ప్రాజెక్టులను మత్స్యకారులకు కేటాయించడం ద్వారా ఉపాధి కల్పిస్తాము అనే ఊసే లేదు. వ్యవసాయంలో వరి పంట పెరుగుతున్నది. సంతోషిస్తున్నారు. పప్పు దినుసులు, వంట నూనెలు దిగుమతి చేసుకోవాల్సి వస్తున్నది. వీటిని అభివృద్ధి పరచడం కోసం, ఉపాధి కల్పన కోసం చర్చే లేదు. విద్యుత్ వినియోగంలో సోలార్ విద్యుత్ ప్రాధాన్యత మాట వరుసకు కూడా చెప్పడం లేదు. లక్షలాది ఉపాధ్యాయ శిక్షణ పొందిన యువతరం, ఉన్నత విద్యావంతులు వారి సేవలను ఉపయోగించుకోవడానికి గౌరవ వేతనంతో కొన్ని ప్రణాళికలు చేపట్టి పని కల్పించడం ప్రభుత్వం బాధ్యత. ఈ విషయంలో ఏ పార్టీ మాట్లాడటం లేదు. ఉదాహరణకు ప్రత్యేక ఆసరా పథకం వలె నెలకు ఐదు వేలు తక్కువ కాకుండా పదివేల దాకా ఇస్తామని ఆయా శిక్షణ పొందిన ఉపాధ్యాయులను కాళీలున్న స్కూళ్ళలో 50 వేలమంది దాకా తీసుకోవచ్చు. తద్వారా స్కూళ్ళలో ఉపాధ్యాయులు లేని కొరత తీరుతుంది. వీరికి ఉపాధ్యాయ ఎంపికలో వెయిటేజి మార్కులు కలపడం వల్ల ఉత్సాహంగా పని చేస్తారు. ఉపాధ్యాయులను గ్రూపు-2 కన్నా కిందిస్థాయి ఉద్యోగులను, జిల్లా స్థాయిలో డిస్ట్రిక్ట్ సెలక్షన్ కమిటీ ద్వారా ప్రతి ఆరు నెలలకొకసారి నియామకాలు చేపడితే చాలామందికి అవకాశాలు లభిస్తాయి. రాష్ట్ర వ్యాప్తంగా ఒకేరోజు, ఒకే పరీక్షా పత్రంతో పరీక్షలు నిర్వహించడం ద్వారా మూడు, నాలుగు చోట్ల అభ్యర్థులు రాసే బాదరబంధీ తొలగించవచ్చు. అందరికీ ఒకే రకమైన మార్కులు కూడా ఉంటాయి. టెంత్, ఇంటర్ పరీక్షల వలె వీటిని అందరికీ ఒకటిగా ఒకేసారి, ఒకేరకమైన పరీక్షలు నిర్వహించడం అవసరం. పబ్లిక్ సర్వీస్ కమిషన్ భారం తగ్గించడం అవసరం. నూతన ఉపాధి కల్పనలో భాగంగా యువకులకు బహుళార్థ శిక్షణ ఇచ్చి భారత రాజ్యాంగం విలువలు, నైతికత వ్యక్తిత్వ నిర్మాణం, ఆరోగ్యం, వైద్యం, ఆధునిక విద్య గురించి గతంలోని మలేరియా, కలరా వలె ఒక లక్షమందికి గౌరవ వేతనంతో ఉపాధి కల్పించవచ్చు. మనసుంటే మార్గం ఉంటుంది. అందరికి సంబంధించిన ప్రజల సొమ్మును కొందరికే దానం చేస్తున్నారు. ముఖ్యంగా రైతుల రుణమాఫీ, రైతుబంధు నిజంగా వ్యవసాయం చేసే కౌలుదారులకు అందడం లేదు. రైతుబంధు మానేసి ఎవరైతే భూమి మీద కౌలు చేస్తున్నారో వారికి మాత్రమే కౌలుబంధు ఇవ్వడం వల్ల నిజమైన పేదలకు అందుతుంది. అసంఘటిత కార్మికులకు, కూలీలకు ప్రావిడెంట్ ఫండ్ ఖాతా ఏర్పాటు చేసి అన్ని సబ్సిడీలను ఆయా పథకాల నగదును ఇందులో జమచేసి అన్నిటికీ ఆధార్ కార్డ్ వలె సమగ్రంగా ఉపయోగపడేవిధంగా ఈ స్కీమును ప్రవేశపెడితే ప్రజల పొదుపు పెరుగుతుంది. ప్రజలకు భరోసా పెరుగుతుంది. 2003లో కేంద్రంలో ప్రవేశపెట్టిన ఈ బిల్లు ప్రభుత్వాల మార్పుతో అక్కడే ఆగిపోయింది. వెస్ట్ బెంగాల్‌లో దీన్ని అమలు చేస్తున్నారు. ఈ పథకాన్ని అమలు పర్చడం ద్వారా పనిచేసే ప్రజలందరు ఒక పరిధిలోకి వస్తారు. కనీస జీవన భద్రత ఏర్పడుతుంది. ఐదు లక్షలు రూపాయలు ఇన్సూరెన్స్ వంటివి కూడా దీని ద్వారానే ఇవ్వవచ్చు. 2004లో అనేక పార్టీలు ఎన్నికల ప్రాణాళికలో ఏం చేర్చాలని విద్యావంతులు, మేధావులను వ్యక్తిగతంగా అడిగేవారు. ఇప్పుడు తమకు తామే నిర్ణయించుకుంటున్నారు. అప్పుడు పనికివచ్చిన మేధావులు ఇప్పుడు పనికిరాకుండా పోయారు. అందువల్ల రాజకీయ ప్రయోజనాలు తప్ప, ఓటు బ్యాంకు ప్రయోజనాలు తప్ప, సామాజిక ప్రయోజనాలు, సామాజిక అభివృద్ధి, సంపద పెంపు సంబంధించిన అంశాలు ప్రధాన పార్టీల ఎన్నికల మ్యానిఫెస్టోలో లేకుండా పోయాయి. ఇదొక దురదృష్టకర పరిణామం. ఇప్పటికైనా ఆయా పార్టీలు ఆయారంగాల నిపుణులను సంప్రదించి సంపద పెంపు గురించి, ఉపాధి కల్పన గురించి, అసంఘటిత ప్రజల జీవన భద్రత గురించి ఉన్నత విద్యావంతులకు ఉద్యోగకల్పన గురించి ఆలోచనలను సేకరించడం ఎంతో అవసరం.

**బి ఎస్ రాములు**

## విపణి వీధిలో ...

సర్వాధికారై
సర్వమానవ కళ్యాణమై
సర్వాస్త్ర భూషితై
సత్యమేవ జయతే అంటూ ధర్మశాస్త్రంలో
న్యాయం లిఖితమైంది!
శాస్త్రకోవిదుడు చదువుతాడు
చిగురించిన మెదడు
రెమ్మ కొమ్మలై విస్తరిస్తుంది
ధర్మక్షేత్రంలో ఒక విశ్లేషణ
చట్టసభల్లో ఒక సమర్పణ
సభాస్థలిలో ఒక సారాంశం
న్యాయం వివిధాలై
సవ్య అపసవ్య భ్రమణం!
న్యాయం తర్ఫీదైన మర్కటం
తీగపై నడుస్తుంది
గెంతుతుంది దూకుతుంది
భువిలో సర్కస్ చేస్తుంది
కళను ఆస్వాదించిన చేతులు
బహుమతిగా డబ్బు విసిరిన చోట
రెండు కాళ్ళపై నిలబడి
వినయంగా నమస్కరిస్తుంది!
న్యాయం శిక్షణైన గంగిరెద్దు
అందంగా అలంకరణై
కలవారింట కోసేపు చిందులేసి
అయ్యగారికి దండమై
మోకాళ్ళపై నమస్కరించి
పారితోషికం అందాక



దీవెనై తలూపుతుంది!
న్యాయం ధనాఢ్యుడి పాదాల చెంత
పెంపుడు శునకమై పొదుగుతుంది!
ధనహీనుడిపై బడి
జాతి జాగిలమే
కండను పెకలిస్తుంది!
న్యాయం ఒకచోట దృశ్యం
ఒక చోట అదృశ్యం
ఒకచోట కొనుగోలు
ఒక చోట అమ్మకం !

**- అడిగోపుల వెంకటరత్నమ్**

## తెలంగాణ విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ మహాజన సభ బహిరంగ సభ ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ



మేడిపల్లి, అక్టోబర్ 20 (ప్రజాపాలన ప్రతినిధి) :సర్వ మానవాళి అవసరాలకు అడుగడుగునా సహాయపడుతూ సర్వహితాన్ని కాంక్షించే విశ్వబ్రాహ్మణులు రాష్ట్రంలో దాదాపు 25 లక్షల జనాభా కలిగి ఉన్నారు. ఈ తరుణంలో బిసి కులాలలో చెప్పుకోదగ్గ జనాభా కలిగిన మన విశ్వబ్రాహ్మణులు ఈనాడు కమ్మరి పని, వడ్రంగి పని,కంచరి పని, శిలా శిల్పి పని మరియు బంగారం పని చేయు చేతి వృత్తుల వారందరం కలిసి మన యొక్క సంఘటిత శక్తిని ప్రదర్శించుకోవాలని అవసరం ఎంతైనా ఉన్నది.మన విశ్వబ్రాహ్మణుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం తేది 05-11-2023 ఆదివారం రోజున మధ్యాహ్నం 2:00 గంటలకు సరూర్ నగర్ స్టేడియం హైదరాబాద్ లో నిర్వహించుచున్న విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ మహాజన సభ ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఆహ్వాన కమిటీ చైర్మన్ లాలుకోట వెంకటాచారి, అధ్యక్షులు వేములవాడ మధన్ మోహన్ ఆచార్యులు, ప్రధాన కార్యదర్శి రాళ్ళబండి విష్ణుచారి, కోశాధికారి కోండోజు వేణుగోపాల్ చారి, సలహాదారులు ఉప్పోజి బలవంత చారి, ఉపాధ్యక్షులు పులిగిళ్ళ శ్రీనివాస్ చారి, దేవరకొండ వీరాచారి, పబ్బోజు బిక్షపతి చారి, నాంపల్లి సోమాచారి, కాసోజు నరసింహ చారి, నాగారం బాస్కరాచారి, మారేడుపాక రమేష్ చారి, బంగారోజు కొండయ్య చారి కార్యదర్శులు చెన్నోజు రవికిరణ్ చారి, గుంటోజు భీష్మ చారి, రాళ్ళబండి కుమార్ చారి, సిరివోజు రవి చారి, పెద్దకొలిమి బ్రహ్మ చారి, వీణవంక సదానంద చారి, ఆర్గనైజింగ్ కార్యదర్శులు వెలకుర్తి చంద్రశేఖరాచారి, అన్నోజు బానూరి కృష్ణమాచారి మరియు తదితరులు పాల్గొన్నారు.

## దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు భాగంగా సరస్వతి దేవి అలంకారం



మధిర అక్టోబర్ 20 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలోఈ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం నందు దేవి శరన్నవరాత్రి ఉత్సవాల ఆరవ రోజు సందర్భంగా శ్రీ సరస్వతి దేవి అలంకారం భక్తులందరికీ తెలియజేయునది ఏమనగా దసరా సందర్భంగా ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన ముఖ ద్వారం నుండి దర్శించు కొన వలసిందిగా కోరుచున్నాము . పూజ అనంతరం భక్తులకు దర్శనమిచ్చిన శ్రీ సరస్వతి దేవి అమ్మవారు ఈ శరన్నవరాత్రి సందర్భంగా దేవాలయ అధ్యక్షుడు కపిలవాయి జగన్మోహన్రావు మాట్లాడుతూ భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేసినాము అని తెలిపినారు. పూజ చేయించుకునే భక్తులు శ్రీమాన్ శేషాచార్యులు గారి ఆధ్వర్యంలో పూజా కార్యక్రమం నిర్వహించదరు ఈరోజు సాయంత్రం పెద్ద సంఖ్యలో మహిళా భక్తులు దేవాలయాల్లో సరస్వతి అమ్మవారిని దర్శించుకుని బతుకమ్మ ఆటలు పాటలతో పెద్ద సంఖ్యలో పాల్గొని దిగ్విజయం చేశారని. ఆలయ కమిటీ వారు తెలిపారు కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించవలసిందిగా కోరుచున్నాము సరస్వతి అమ్మవారు కృపకు పాత్రులయ్యారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

# సొంత గూటికి జిట్టా..



నల్గొండ, అక్టోబరు 20, : తెలంగాణ ఉద్యమకారుడు , భువనగిరి నియోజకవర్గానికి చెందిన జిట్టా బాలక్రిష్ణారెడ్డి మరో మారు తన రూటు మార్చనున్నారు. ఆయన త్వరలోనే తిరిగి భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్)లో చేరడం దాదాపు ఖాయమైంది. కానీ, నవంబరులో జరగనున్న తెలంగాణ శాసన సభ ఎన్నికల్లో ఆయన పోటీచేయడం ఇక దాదాపు లేనట్టే.తెలంగాణ ఉద్యమకారుడిగా జిట్టా బాలక్రిష్ణారెడ్డికి గుర్తింపు ఉంది. టీఆర్ఎస్ ఆవిర్భావం తర్వాత జిట్టా ఆ పార్టీ అనుబంధ యువజన సంఘానికి రాష్ట్ర అధ్యక్షుడిగా కూడా పనిచేశారు. కానీ, 2009 అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఆయనకు టికెట్ దక్కలేదు. టీడీపీతో పొత్తులో బాగంగా భువనగిరి అసెంబ్లీ నియోజకవర్గ టికెట్ టీడీపీకి కేటాయించడంతో ఉమామాధవరెడ్డి పోటీ చేశారు. తనకు టికెట్ రాకపోవడంతో పార్టీ నుంచి బయటకు వచ్చిన ఆయన ఇండిపెండెంటుగా పోటీ చేశారు. అలా 2009, 2014, 2018 శాసన సభ ఎన్నికల్లో వరసగా ఇండిపెండెంటుగానే పోటీ చేసి ఓటమి పాలయ్యారు.నాటి టీఆర్ఎస్ నుంచి బయటికి వచ్చిన జిట్టా? అప్పటి సీఎం డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో చేరారు. వైఎస్సార్ హఠాన్మరణం తర్వాత కాంగ్రెస్ నుంచి బయటకు వచ్చి.. వైఎస్ తనయుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి స్థాపించిన వైఎస్సార్ కాంగ్రెస్ లో చేరారు. వైఎస్ జగన్ లోక్ సభలో తెలంగాణ వ్యతిరేక విధానాన్ని తీసుకోవడంతో అక్కడి నుంచి కూడా బయటపడి సొంతంగా యువ తెలంగాణ పార్టీని నెలకొల్పి కార్యక్రమాలు చేపట్టారు. రెండేళ్ల కిందట జరగిన నల్గొండ ? వరంగల్- ఖమ్మం పట్టభద్రుల నియోజకవర్గానికి జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో తమ పార్టీ తరపున పాల్గొన్నారు. తీరా పార్టీని ఢిల్లీలో బీజేపీ పెద్దల సమక్షంలో బీజేపీలో విలీనం చేశారు. రాష్ట్రంలో అధ్యక్షుని మార్పు జరిగాక జిట్టాను బీజేపీ నుంచి సస్పెండ్ చేశారు. భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి సమక్షంలో కండువా కప్పుకుని కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. దీంతో ఆయన కాంగ్రెస్ లో రెండో సారి చేరినట్లు అయ్యింది. చేరిక జరిగి సరిగ్గా నెల రోజులు మాత్రమే అవుతుండగా.. ఇపుడు గులాబీ గడప తొక్కారు. రేపు మాపో ఆయన గులాబీ కండువా కప్పు కోవడం దాదాపు ఖాయమైంది.బీజేపీ నుంచి సస్పెన్షన్ గురయ్యాక ఆయన కాంగ్రెస్ లో చేరారు. భువనగిరి నుంచి ఈ సారి కాంగ్రెస్ టికెట్ పై పోటీ చేయాలని భావించారు. ఈమేరకు నాయకత్వం నుంచి హామీ కూడా పొందినట్లు జిట్టా అనుచర వర్గం చెబుతోంది. జిట్టా కాంగ్రెస్ లోచేరు సమయానికి అప్పటి దాకా భువనగిరి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షునిగా పనిచేసిన కుంభం అనిల్ కుమార్ రెడ్డి, ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డితో పొసగక పార్టీకి, పదవులకు రాజీనామా చేసి బీఆర్ఎస్ లో చేరారు. సుమారు మూడు నెలల పాటు ఆయన బీఆర్ఎస్ లో కొనసాగినా కాంగ్రెస్ పెద్దల జోక్యంతో బీఆర్ఎస్ ను వీడి తిరిగి కాంగ్రెస్ గూటికి చేరుకున్నారు. ఆయన గత 2018 ఎన్నికల్లో భువనగిరి నుంచి కాంగ్రెస్ టికెట్ పైనే పోటీ చేశారు. ఈ సారి కూడా టికెట్ హామీ పొందాకే బీఆర్ఎస్ నుంచి వెనక్కి వచ్చినట్లు సమాచారం. దీంతో జిట్టాకు టికెట్ వచ్చే పరిస్థితి కనిపించడం లేదు. ఈ కారణంగానే, కాంగ్రెస్ నాయకులు తనను నమ్మించి మోసం చేశారన్న భావనకు వచ్చిన జిట్టా కాంగ్రెస్ ను వీడాలన్న నిర్ణయానికి వచ్చినట్లు చెబుతున్నారు.జిట్టా బాలక్రిష్ణారెడ్డి 2009 లో బీఆర్ఎస్ (నాటి టీఆర్ఎస్)ను వీడారు. ఇపుడు పదిహేనేళ్ల విరామం తర్వాత తిరిగి సొంత గూటికి చేరనున్నారు. ఈ పదిహేనేళ్లలో జిట్టాకు బీఆర్ఎస్ నుంచి ఆఫర్లు వచ్చినా.. వివిధ కారణాల రీత్యా చేరిక కుదరలేదు. ఉమ్మడి నల్లగొండ జిల్లా నాయకులు కూడా జిట్టా చేరికకు అడ్డు పడ్డారన్న ఒక వాదన ఉంది. మంత్రి హరీష్ రావుతో సన్నిహిత సంబంధాలు ఉన్న జిట్టా బాలక్రిష్ణారెడ్డి ఎట్టకేలకు తన పాత నిర్ణయాలను పక్కన పెట్టి బీఆర్ఎస్ కండువా కప్పుకునేందుకు సిద్ధపడినట్లు తెలుస్తోంది. బుధవారం మధ్యాహ్నం ఆయన ప్రగతి భవన్ లో మంత్రులు కేటీఆర్, హరీష్ రావులతో భేటీ అయ్యారు. తన అనుచరులతో ఆయన త్వరలోనే గులాబీ తీర్థం పుచ్చుకుంటారని చెబుతున్నారు

## తెలంగాణను అప్పుల పాలు చేసి ఓట్లు అడగడం సిగ్గుచేటు



తాండూర్ ప్రజా పాలన ప్రతినిధి : 16 వేల కోట్ల మిగులు మిగులు బడ్జెట్ ఉన్న తెలంగాణను అప్పుల పాలు చేసి ఓట్లు అడగడం సిగ్గుచేటని తాండూర్ పార్టీ కాంగ్రెస్ నాయకులు బుయ్య నీ మనోహర్ రెడ్డి అన్నారు శుక్రవారం రోజు తాండూర్ మండలంలోని వివిధ గ్రామాల్లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇస్తానని ఉద్యోగాలు ఇవ్వలేదని రైతులకు రైతుబంధు అందిస్తానని మొదటి విడత మాత్రమే అందించి రెండో విడత పెండింగ్ ఉంచి ఓట్లు అడగడం ఎంతవరకు సమంజసం ఆయన ప్రశ్నించారు. దళితులకు ముఖ్యమంత్రి పదవి ఇస్తానని ఎందుకు ఇవ్వలేదని ఆయన ప్రశ్నించారు .తెలంగాణలో ఆత్మబలి దానాలు చేసుకున్న తర్వాత తెలంగాణ సాధించానని గొప్పలు చెప్పుకుంటున్నాడని తెలంగాణలో నాలుగు లక్షల పైగా అప్పుల పాలు చేసి ఒక్కో పౌరునిపై ఒక లక్ష 35వేల అప్పులు తీసి పెట్టారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణలో లక్ష ఉద్యోగాలు ఇస్తానని చేసి కాలయాపన చేశారని అదే విధంగా దళిత బంధు కూడా అదే విధంగా పాదయాత్ర చేస్తూ ఓట్లు అడగడం ఇంతవరకు సమంజసమని ఆయన అన్నారు. తాండూర్ మండలం లక్ష్మీనారాయణ పూర్తి గ్రామంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఆరు గ్యారెంటీలను ప్రచారం చేశారు ఈ కార్యక్రమంలో సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ కు బిగ్ షాక్

ఖమ్మం: ఖమ్మం నియోజకవర్గం లో అధికార పక్షం బీఆర్ఎస్ కు షాక్ తగిలింది. నియోజకవర్గంలో ఉన్న ఏకైక మండలం రఘునాధ పాలెం. రఘునాధపాలెం బిఆర్ఎస్ యంపిపి భూక్యా గౌరి , పాపటపల్లి మాజీ సర్పంచ్ లాలు, పలువురు బిఆర్ఎస్ నేతలు పార్టీకి రాజీనామా చేసారు. మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గా ప్రసాద్ సమక్షంలో చేరారు ఎంపిపి గౌరి , మాజీ సర్పంచ్ లాలు తో పాటు పలువురు నేతలు కుడా . కాంగ్రెస్ పార్టీ లో చేరారు. రఘునాథపాలెంలో ఉన్న ఏకైక యంపిపి రాజీనామా చేయడంతో షాక్ లో బిఆర్ఎస్ నేతలు వున్నారు.




## బిఆర్ఎస్ అభ్యర్థికి గెలుపు కోసం నియోజవర్గ ఎన్నికల సోషల్ మీడియా యువజన విభాగాలు కీలకపాత్ర పోషించాలి



మధిర అక్టోబర్ 20 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో బిఆర్ఎస్ అభ్యర్థి గెలుపు కోసం నియోజకవర్గ ఎన్నికల సోషల్ మీడియా విభాగాల కీలక పాత్ర పోషించాలి కెసిఆర్ ప్రభుత్వములో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లండి.ఎన్నికల్లో సోషల్ మీడియా, యువజన విభాగాలు కీలక పాత్ర పోషించాలిప్రత్యర్థులు చేసే అసత్య ప్రచారాలను సోషల్ మీడియా వేదికగా సమర్థవంతంగా తిప్పి కొట్టాలితిరిగి రాష్ట్రంలో అధికారం బీఆర్ఎస్ పార్టీ దే.... మధిర నుండి అసెంబ్లీలో అడుగు పెట్టేది లింగాల కమల్ రాజు సోషల్ మీడియా నియోజకవర్గ ఇంచార్జ్ లితాళ్లూరి హరీష్ బాబు, యువజన విభాగం కన్వీనర్ కూన నరేందర్ రెడ్డిలి ఆధ్వర్యంలో జరిగిన సోషల్ మీడియా ,యువజన విభాగాల నియోజకవర్గస్థాయిసమావేశంసమావేశంలో పాల్గొని దిశా నిర్దేశం చేసిన లిబీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి లింగాల కమల్ రాజు , జిల్లా యువజన విభాగం అధ్యక్షులు చింతనపు కృష్ణ చైతన్య, రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ దినేష్ చౌదరి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అవతరణ అనంతరం బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని జడ్పీ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ మధిర అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్థి లింగాల కమల్ రాజు, జిల్లా యువజన విభాగం అధ్యక్షులు చింతనిప్పు కృష్ణ చైతన్య, రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ దినేష్ చౌదరి పేర్కొన్నారు.. శుక్రవారం నాడు మధిర పట్టణంలోని వర్తక సంఘం కళ్యాణ మండపం నందు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జ తాళ్లూరి హరీష్ బాబు, నియోజకవర్గ యువజన విభాగం కన్వీనర్ కూన నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన నియోజకవర్గస్థాయి బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా, యువజన విభాగాల సమావేశంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న శాసనసభ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా, యువజన విభాగాలు కీలక పాత్ర పోషించాలని సూచించారు.. ప్రత్యర్థులు చేసే అసత్య ప్రచారాలను సోషల్ మీడియా వేదికగా సమర్థవంతంగా తిప్పి కొట్టాలని అదే సమయంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను సోషల్ మీడియా వేదికగా తెలియజేయాలని వారు కోరారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ముందు ఉన్న పరిస్థితిని తరువాత పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో జరిగిన అభివృద్ధిని మార్పులను ప్రజలకు కళ్ళకు కట్టినట్లుగా చూపించాలని సూచించారుబీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అలానే ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన మ్యానిఫెస్టో పై బూతు స్థాయిలో చర్చ జరిగే విధంగా సోషల్ మీడియా విభాగం పని చేయాలని కోరారు.ఈ సమావేశంలో ముదిగొండ, చింతకాని, బోనకల్, ఎర్రుపాలెం, మధిర రూరల్, మధిర టౌన్ నుండి సోషల్ మీడియా, యువజన విభాగాలకు చెందిన నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.













# ఐదు దశాబ్దాలుగా నాన్ లోకల్ ఎమ్మెల్యే

మహబూబ్ నగర్, అక్టోబరు 20, :రాష్ట్రంలో ఎన్నికల వేడి రాజుకుంది. ఓ వైపు టికెట్ల పంచాయతీ జోరుగా నడుస్తోంది. అసమ్మతి, అసంతృప్తి పేరుతో కొన్ని పార్టీలు అట్టుడుకుతున్నాయి. తన కంటే తనకు టికెట్ అంటూ రచ్చ రచ్చ నడుస్తోంది. కానీ ఆ నియోజకర్గంలో పరిస్థితులు మాత్రం పూర్తిగా రివర్స్. ఒక్క కాంగ్రెస్ మినహా మిగతా ప్రధాన పార్టీల అభ్యర్థులంతా స్థానికేతరులే. అంతెందుకు ఐదు దశాబ్దాలుగా అక్కడ స్థానికేతరులదే రాజ్యం. ఏంటి ఆ నియోజకవర్గం.. ఎవరక్కడ ఎమ్మెల్యేలో తెలుసుకుందాం.అచ్చంపేట ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో ఎస్సీ రిజర్వ్ నియోజకవర్గం. 1967లో ఈ నియోజకవర్గం ఎస్సీ రిజర్వ్ గా ప్రకటించబడింది. నాటి నుంచి నేటి వరకు కేవలం ఏడుగురు ఎమ్మెల్యేలే ఈ నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహించారు. వీరిలో ఎక్కువ శాతం స్థానికేతరులే కావడం




విశేషం. వారే ఉమ్మడి రాష్ట్రంలో మంత్రులు సైతం అయ్యారు. ఒక్కసారి మినహా 5దశాబ్దాలుగా ఇతర నియోజకవర్గాల వ్యక్తులదే అచ్చంపేటలో ఆధిపత్యం. సుదీర్ఘకాలం ఎమ్మెల్యేలుగా ఎన్నికైన స్థానికేతరులకు మంత్రులుగా సేవలందించే అవకాశం కల్పించింది ఆ నియోజకవర్గం. తెలంగాణ రాష్ట్రంలో మారుమూలన ఉన్న నల్లమల అడవుల కలిగిన అచ్చంపేట నియోజకవర్గం స్థానికేతరులనే అక్కున చేర్చుకుంది. సుమారు 56ఏళ్లలో ఇప్పటివరకు ఒక్కరు మాత్రమే ఈ నియోజకవర్గం నుంచి స్థానిక వ్యక్తి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యాడు.నాలుగు సార్లు (1967,1972, 1983,1985) ఎమ్మెల్యేగా గెలిచిన మహేంద్రనాథ్ కొల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన జొన్నలబోగుడ గ్రామానికి చెందిన వ్యక్తి. ఇక మూడు పర్యాయాలు (1994,1999,2009) ఎన్నికైన పోతుగంటి రాములు సైతం కల్వకుర్తి నియోజకవర్గం గుండూరు స్వస్థలం. ఒక్కోమారు గెలిచిన ఆర్ ఎం మనోహర్(1978) స్వస్థలం హైదరబాద్ కాగా డి. కిరణ్ కుమార్ (1989) గోపాల్ పేట మండలం వాసి. ఇక ప్రస్తుత ఎమ్మెల్యే గువ్వల బాలరాజు(2014,2018)ది వనపర్తి నియోజకవర్గం పొలికెపాడు గ్రామం. ఒక్క 2004 పర్యాయం మాత్రం డా, వంశీ కృష్ణ అచ్చంపేట నియోజకవర్గానికి చెందిన ఎల్కపల్లి వాసి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు.ఏజెన్సీ ప్రాంతం అధికంగా ఉన్న ఈ నియోజకవర్గంలో దాదాపు 80శాతం ప్రజలు జీవనాధరం వ్యవసాయం. ఎలాంటి పరిశ్రమలు లేవు, అడవి విస్తీర్ణం ఎక్కువగా ఉన్న ప్రాంతం. నల్లమలలో దట్టమైన అడవులు ఈ నియోజకవర్గంలోనే ఉన్నాయి. అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంతో సరిహద్దు పంచుకుంటున్న కీలక నియోజకవర్గం అచ్చంపేట. ఇక అచ్చంపేట నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా పోటీ చేసేందుకు స్థానిక నేతలు పెద్దగా అసక్తి కనబరచడం లేదు. ఎస్సీ రిజర్వ్ కావడంతో ఆ సామాజిక వర్గంలో అర్థికంగా బలమైన నాయకులు లేకపోవడం ఒక కారణంగా కనిపిస్తోంది. దీంతో పాటు రాజకీయాలపై ప్రజలకు సైతం అంత అంత మాత్రమే అవగాహన ఉన్నట్లు తెలుస్తోంది. దీంతో స్థానికేతరులకు అవకాశాలు ఏర్పడుతున్నాఇప్పటి వరకు ఈ నియోజకవర్గంలో కాంగ్రెస్ ఆరుసార్లు గెలిస్తే? టీడీపీ ఐదు సార్లు విజయం సాధించింది. ఇక గడిచిన రెండు పర్యాయాలు మాత్రం బీఆర్ఎస్ పాగా వేసింది. ఈ సారి ఎన్నికల్లో బీఆర్ఎస్ నుంచి సిట్టింగ్ ఎమ్మెల్యేగా స్థానికేతరుడు గువ్వల బాలరాజు, కాంగ్రెన్ నుంచి స్థానికుడు వంశీకృష్ణ బరిలో నిలిచారు. ఈ దఫా అచ్చంపేట ఓటర్లు ఎవరికి పట్టం కడతారో, తీర్పు ఎలా ఉండబోతోంది వేచిచూడాల్సిందే

## బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న బీఎల్ఆర్ రాగిడి



మేడిపల్లి, అక్టోబర్ 20 (ప్రజాపాలన ప్రతినిధి):ఉప్పల్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో రామంతాపూర్ చిన్న చెరువులో, హబ్సిగూడలో బతుకమ్మ సంబరాలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ బతుకమ్మ ఉత్సవాలలోముఖ్య అతిథులుగా బీఆర్ఎస్ ఉప్పల్ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి, మరియు రాగిడి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండారి లక్ష్మారెడ్డి, రాగిడి లక్ష్మారెడ్డి ఆడపడుచుల అందరికీ బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేస్తూ తెలంగాణ రాష్ట్రంలో ఆడపడుచులు అత్యంత పవిత్రంగా తొమ్మిది రోజులు బతుకమ్మ సంబరాలను ఘనంగా జరుపుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రామంతాపూర్ మాజీ కార్పొరేటర్ గంధం జ్యోత్స్న నాగేశ్వరరావు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, గంధం నాగేశ్వరరావు, పాలకూరి శ్రీకాంత్ గౌడ్ , నరసింహారెడ్డి,శాగ రవీందర్, సంపత్, డివిజన్ అధ్యక్షులు ముస్తాక్, మహిళలు, బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్ లోకి మండవ...



హైదరాబాద్, అక్టోబరు 20, : భారత రాష్ట్ర సమితిలో చేరినప్పటికీ పార్టీ వ్యవహారాల్లో పాల్గొనకుండా సైలెంట్ గా ఉన్న మాజీ మంత్రి మండవ వెంకటేశ్వరరావు కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నారు. ఆయనతో టీ పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డితో పాటు ఇతర సీనియర్ నేతలు చర్చలు జరిపారు. తెలుగుదేశం పార్టీలో సుదీర్ఘంగా ఉన్న మండవ వెంకటేశ్వరరావు 2019 పార్లమెంట్ ఎన్నికల సమయంలో బీఆర్ఎస్ లో చేరారు. అయితే బీఆర్ఎస్ లో ఆయనకు ఎలాంటి పని చెప్పలేదు. పదవి ఇవ్వలేదు. ఈ ఎన్నికల్లో పోటీకి ఆయన పేరును కూడా ఎక్కడా పరిశీలించలేదు. దాంతో సైలెంట్ గా ఉన్నారు. బలమైన అభ్యర్థుల కోసం వెదుకుతున్న కాంగ్రెస్ పార్టీకి టీడీపీ సీనియర్ నేతలు మంచి ఆప్షన్ గా కనిపించారు. ఇప్పటికే టీడీపీ మాజీ సీనియర్లు అయిన తుమ్మల నాగేశ్వరరావు, రేవూరి ప్రకాష్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరిపోయారు. మండవ వెంకటేశ్వరరావు కూడా చేరనున్నారు. తుమ్మల నాగేశ్వరరావు ఖమ్మం నుంచి.. రేవూరి ప్రకాష్ రెడ్డి వరంగల్ జిల్లా పాలకుర్తి నుంచి పోటీ చేసే చాన్స్ ఉంది. మండవ వెంకటేశ్వరరావు ఎక్కడి నుంచి పోటీ చేస్తారన్నది ఇంకా తేలలేదు. ఆయన గతంలో డిచ్ పల్లి, నిజామాబాద్ రూరల్ నుంచిపోటీ చేసి ఐదు సార్లు గెలిచారు. ఈ సారి నిజామాబాద్ నుంచి పోటీ చేయడానికి కాంగ్రెస్ పార్టీ తరపున ఇద్దరు , ముగ్గురు నేతలు సర్వం సిద్ధం చేసుకున్నారు. గ్రౌండ్ వర్క్ చేసుకున్నారు. అందుకే నిజామాబాద్ నుంచి మండవకు చాన్సివ్వడం కన్నా వేరే స్థానాన్ని పరిశీలించడం మంచిదని కాంగ్రెస్ హైకమాండ్ భావిస్తోందని చెబుతున్నారు. హైదరాబాద్ సిటీలోని కూకట్ పల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి బలమైన అభ్యర్థులు లేరు. ఏపీ సెటిలర్లు ముఖ్యంగా కమ్మ సామాజికవర్గం వారు ఎక్కువగా ఉండే నియోజకవర్గం కావడంతో మండవకు చాన్సిస్తే బాగుంటుందని కాంగ్రెస్ పార్టీ భావిస్తున్నట్లుగా చెబుతున్నారు. ఈ విషయంపై ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ అంతర్గత సర్వేలు నిర్వహిస్తున్నట్లుగా తెలుస్తోంది . అందులో మెరుగైన ఫలితాలు వస్తే.. ఆయనను పార్టీలో చేర్చుకుని వెంటనే కూకట్ పల్లి సీటును ప్రకటించే అవకాశం ఉంది. సామాజిక సమీకరణాలతో పాటు .. ఓ ప్రధాన వర్గాన్ని సంతృప్తి పరిచినట్లు ఉంటుందని కాంగ్రెస్ పార్టీ పెద్దలు బావిస్తున్నారు. మండవ వెంకటేశ్వరరావు తెలంగాణ రాజకీయాల్లో సీనియర్లలో ఒకరు. కేసీఆర్ తో పాటు టీడీపీలో మంత్రిగా పని చేశారు. ల డిచ్ పల్లి సెగ్మెంట్ నుంచి టీడీపీ తరపున వరుసగా గెలిచిన ఆయన.. రాష్ట్ర విభజన తర్వాత రాజకీయాల్లో సైలెంట్ అయిపోయారు. అనూహ్యంగా పార్లమెంట్ ఎన్నికల సమయంలో బీఆర్ఎస్ లో చేరారు. కానీ కేసీఆర్ ఆయనకు ఓ పదవి ఇద్దామని కానీ.. లేదా పార్టీ పని చెబుదామని కానీ ఎప్పుడూ అనుకోలేదు. దాంతో ఆయన రాజకీయ జీవితం కూడా డైలమాలోనే ఉంది. ఈ ఎన్నికల సమయంలో.. ఆయన మళ్లీ ప్రత్యక్ష ఎన్నికల బరిలో నిలిచేందుకు ఉత్సాహపడుతూంటం.. కాంగ్రెస్ అవకాశం కల్పించే చాన్స్ ఉండటంతో.. పాత సీనియర్లు అంతా మళ్లీ యాక్టివ్ అవుతున్నట్లు అయింది.

# బీఆర్ఎస్ అభ్యర్థుల ఉక్కిరి బిక్కిరి

నల్గొండ, అక్టోబరు 20, :ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని కొన్ని నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ అభ్యర్థుల ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. ఎన్నికల సమయం కావడంతో బయటి నుంచి వస్తున్న ఆఫర్లను కాదనలేక కొందరు.. ఇప్పటి దాకా ఎమ్మెల్యేలపై అసమ్మతి రగిలిపోయిన కొందరు కొత్త దారులు వెదుక్కుంటున్నారు. ఆయా నియోజకవర్గాల్లో పార్టీ నుంచి కాంగ్రెస్, బీజేపీల్లోకి వెళ్లిపోతున్న వారి సంఖ్య పెరగడంతో అభ్యర్థులు ఒత్తిడికి గురవుతున్నారు.నల్లగొండ, నకిరేకల్, నాగార్జున సాగర్, హుజూర్ నగర్, కోదాడ.. ఇలా పలు నియోజకవర్గాల నుంచి ఎమ్మెల్యేల తీరు నచ్చక, ఇన్నాళ్లూ ఓపిక పట్టినా.. ఇప్పుడు ఎన్నికల సమయం కావడంతో ఇక ఏం చేయలేరన్న ఆలోచనతో స్థానిక ప్రజాప్రతినిధుల్లో అత్యధికులు గులాబీ కండువాను పక్కన పడేసి ఎక్కువగా కాంగ్రెస్ కండువాను కప్పుకుంటున్నారు. కొందరు కాషాయ కండువాలూ కప్పుకున్నారు. వారం రోజులుగా బీఆర్ఎస్ నుంచి వలసలు కొనసాగుతున్నాయి.నల్లగొండ నియోజకవర్గంలో బీఆర్ఎస్ కు పెద్ద షాకే తగిలింది. కాంగ్రెస్ అభ్యర్థిగా పేరు




ప్రకటించగానే నియోజకవర్గానికి చేరుకున్న భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి నల్లగొండలో చక్రం తిప్పారు. ఒకే రోజు ఆరుగురు బీఆర్ఎస్ మున్సిపల్ కౌన్సిలర్లను లాగేసుకున్నారు. వీరిలో నల్లగొండ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ కూడా ఉన్నారు. మరో ఇద్దరు కౌన్సిలర్లు బుధవారం కోమటిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ కండువాలు కప్పుకున్నారు. రెండు రోజుల్లో ఏకంగా ఎనిమిది మంది మున్సిపల్ కౌన్సిలర్లు పార్టీని వీడడం ఈ ఎన్నికల్లో ప్రభావం చూపనుందన్నఅభిప్రాయం వ్యక్తమవుతోంది. నల్లగొండ నియోజకవర్గంలో రూరల్ ఓటర్ల కన్నా.. నల్లగొండ మున్సిపాలిటీ పరిధిలోని అర్బన్ ఓటర్లే అధికం. కాంగ్రెస్ కు ఉన్న కౌన్సిలర్లకు తోడు కొత్తగా ఎనిమిది వచ్చి చేరడం ఈ ఎన్నికల సమయంలో కాంగ్రెన్ కు మంచి బలం చేకూరినట్లే. ఈ పరిణామం స్థానిక ఎమ్మెల్యే, అభ్యర్థి కంచర్ల భూపాల్ రెడ్డికి ఇబ్బందికరంగా మారనుంది. కోదాడ నియోజకవర్గంలో సిట్టింగ్ అభ్యర్థిని మార్చాల్సిందేనని బీఆర్ఎస్ నాయకులు పట్టపడుతున్నారు. కానీ, పార్టీ నాయకత్వం ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ కే బి ఫారం ఇవ్వడంతో అసమ్మతి నాయకులంతా మూకుమ్మడిగా పార్టీ మారాలని నిర్ణయించుకున్నారు. కోదాడ మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్ రావు, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కె.శశిధర్ రెడ్డి, మైనారిటీ నాయకుడు మహ్మద్ జానీ, డీసీసీబీ మాజీ చైర్మన్ పాండురంగారావు, మరో నాయకుడు ఎర్నేని బాబ ఇలా అంతా పార్టీ మారేందుకు సిద్ధపడ్డారు. విషయం తెలుసుకుని కాంగ్రెన్ నాయకుడు ఉత్తమ్ కుమార్ రెడ్డి నేరుగా వేనేపల్లి చందర్ రావు ఇంటికి వెళ్లి పార్టీలోకి ఆహ్వానించారు. వీరంతా ఢిల్లీలో కాంగ్రెస్ కండువాలు కప్పుకునేందుకు ఏర్పాట్లు చకచకా జరుగుతున్నాయి. ఈ పరిణామం బీఆర్ఎస్ నాయకత్వానికి మింగుడు పడేలా లేదు.నాగార్జున సాగర్ బీఆర్ఎస్ అభ్యర్థి నోముల భగత్ కూ ఇబ్బందులు మొదలయ్యాయి. ఆయన అభ్యర్థిత్వాన్ని ముందు నుంచీ పార్టీలోని ఒక వర్గం వ్యతిరేకిస్తోంది. అయినా.. హైకమాండ్ పట్టించుకోలేదు. ఈ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా కుందూరు జైవీర్ రెడ్డి ప్రకటించగానే ఆయన తండ్రి, పార్టీ సీనియర్ కుందూరు జానారెడ్డి రంగంలోకి దిగి పార్టీ బలం మరింత పెంచే దిశగా పావులు కదుపుతున్నారు. నిడమనూరు మండలంలో యాదవ సామాజిక వర్గానికి చెందిన బీఆర్ఎన్ నాయకులను కాంగ్రెన్ లోకి తీసుకువచ్చారు. గుర్రంపోడు మండలంలో ఏకంగా పన్నెండు మంది సర్పంచులు, ఒక జెడ్పీటీసీ సభ్యుడు, మాజీ ఎంపీటీసీ సభ్యులను బీఆర్ఎస్ నుంచి తీసుకువచ్చి కాంగ్రెస్ కండువాలు కప్పారు. దీంతో బీఆర్ఎన్ నాయకత్వం ఖంగుతిన్నది. పార్టీలో అంతర్గత వర్గాలకు తోడు.. స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు ఖాళీ అవుతుండడం ఆందోళనకు కారణమవుతోంది.హుజూర్ నగర్ నియోజకవర్గం పరిధిలోని నేరెడుచర్ల మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీలతా రెడ్డి, నాగార్జున సాగర్ నుంచి మన్నెం రంజిత్ యాదవ్ తదితరులు బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు. నకిరేకల్ నియోజకవర్గంలోనూ ఇన్నాళ్లూ బలవంతంగా బీఆర్ఎన్ లో కొనసాగిన వారు.. తిరిగి తమ సొంత గూడు కాంగ్రెన్ కు చేరుకుంటున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని మెజారిటీ నియోజకవర్గాల్లో ఇదే పరిస్థితి కనిపిస్తోంది. దీనికి విరుగుడుగా అక్కడక్కడా కాంగ్రెస్ పార్టీకి చెందిన వారిని, కొందరు స్థానిక ప్రజాప్రతినిధులను బీఆర్ఎస్ తీసుకుంటోంది. కానీ, బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ కు వెళ్లే వారి సంఖ్యే ఎక్కువగా ఉంటోంది

# గులాబీలో గ్యాస్ సిలెండర్ గుబులు

హైదరాబాద్, అక్టోబరు 20, :ఎన్నికల వేళ బీఆర్ఎస్‌కు పేర్ల టెన్షన్ తప్పడం లేదు. బీఆర్ఎస్ పేరును పోలి ఉన్న టీఆర్ఎస్ పార్టీ కలవరపెడుతోంది. గతంలో కారు గుర్తును పోలిన గుర్తులను వివిధ పార్టీలకు ఈసీ కేటాయించడం బీఆర్ఎస్ వర్గాల్లో ఆందోళన కలిగించింది. గతంలో హుజూరాబాద్, మునుగోడు ఉపఎన్నికల సమయంలో పోటీలోకి దిగిన వివిధ ఇండిపెండెంట్ అభ్యర్థులకు కారు గుర్తుతో పోలి ఉన్న రోడ్డు రోలర్ లాంటి గుర్తులను ఈసీ కేటాయించింది. దీనిపై కేంద్ర ఎన్నికల సంఘాన్ని కలిసి బీఆర్ఎస్ ఫిర్యాదు చేసినా లాభం లేకపోయింది. అలాగే హైకోర్టు, సుప్రీంకోర్టులను బీఆర్ఎన్ ఆశ్రయించినా ఫలితం దక్కలేదు.ఇప్పుడు అసెంబ్లీ ఎన్నికల వేళ బీఆర్ఎస్‌ను అదే పేరుతో కలిగి ఉన్న పార్టీ పేర్లు గుబులు పుట్టిస్తున్నాయి. టీఆర్ఎన్ (తెలంగాణ రాష్ట్ర సమితి) పేరును బీఆర్ఎస్(భారత రాష్ట్ర సమితి)గా మార్చిన విషయం తెలిసిందే. దీంతో టీఆర్ఎస్(తెలంగాణ రాజ్య సమతి) పేరుతో సిద్దిపేట జిల్లా పొన్నాల గ్రామానికి చెందిన బాలరంగం పార్టీని ఏర్పాటు చేశారు. ఈ పార్టీ పేరుకు ఈసీ కూడా గతంలో ఆమోదం తెలిపింది. రానున్న తెలంగాణ ఎన్నికల్లో టీఆర్ఎస్ పార్టీ పోటీలోకి దిగుతున్నట్లు ప్రకటించారు. దీంతో ఎన్నికల సింబల్ కోసం ఈసీకి గతంలో దరఖాస్తు పెట్టుకుంది. ఐదు రాష్ట్రాల ఎన్నికల నేపథ్యంలో పోటీ చేయనున్న కొత్త పార్టీలకు ఈసీ సింబల్స్ గురువారం కేటాయించింది.టీఆర్ఎస్ పార్టీకి వంట గ్యాస్ సిలిండర్ గుర్తును కామన్ సింబల్‌గా ఈసీ కేటాయించింది. బీఆర్ఎన్, టీఆర్ఎస్ పేరు ఒకేలా ఉండటం, టీఆర్ఎన్ కూడా పోటీ చేయనుండటంతో ఓటర్లు కన్‌ఫ్యూజ్ అయ్యే అవకాశముంటుంది. పేరు ఒకేలా ఉండటంతో ఒక పార్టీకి ఓటు వేయబోయి మరో పార్టీకి ఓటు వేసే ఛాన్సులు కూడా ఉంటాయి. దీంతో ఈ పరిణామం బీఆర్ఎస్‌కు కొత్త తలనొప్పిని తెచ్చిపెట్టింది. గతంలో ఎన్నికల సింబల్స్ వల్ల బీఆర్ఎస్ చిక్కులు ఎదుర్కోగా.. ఇప్పుడు ఏకంగా పేరు వల్ల సమస్యలు ఎదురవుతున్నాయి. దీంతో పేరుపై కన్‌ఫ్యూజ్ కాకుండా ఏం చేయాలనే దానిపై బీఆర్ఎస్ సమాలోచనలు చేస్తోంది. టీఆర్ఎన్ పార్టీ విషయానికొస్తే.. బాలరంగం ఆ పార్టీని స్థాపించారు. ఆయన భార్య సర్పంచ్, జడ్పీటీసీగా పనిచేశారు. ఆయన కోడలు కూడా రాజకీయాల్లోనే కొనసాగుతున్నారు. బాలరంగం గతంలో కేసీఆర్‌తో కలిసి పని చేశారు. ఆ తర్వాత కేసీఆర్‌ను వ్యతిరేకించి బయటకు వచ్చారు. టీఆర్ఎస్ పేరుతో కొత్త పార్టీని ఏర్పాటు చేసుకుని అసెంబ్లీ ఎన్నికల బరిలో దిగుతున్నారు. ఈ పార్టీ వల్ల వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ఇబ్బందులు తప్పేలా కనిపించడం లేదు. పేరు ఒకేలా ఉండటం వల్ల ప్రజల్లో గందరగోళం ఏర్పడే అవకాశముంది. గతంలో




ఎన్నికల గుర్తుల సమయంలో బీఆర్ఎస్ కోర్టులను ఆశ్రయించినా ఎలాంటి ఊరట లభించలేదు. ఎన్నికల గుర్తులు, పేర్ల అంశం ఈసీ విచక్షణ అధికారంపై ఆధారపడి ఉంటుందని, తాము జోక్యం చేసుకోలేమని కోర్టులు తీర్పు ఇచ్చాయి. దీంతో మరోసారి కోర్టులను ఆశ్రయించినా బీఆర్ఎస్‌కు రిలీఫ్ దొరికే అవకాశం లేదు. మరి బీఆర్ఎస్ ఏం చేస్తుందో చూడాలి.

# కేసిఆర్ ప్రభుత్వాన్ని గెలిపించాలి



తాండూర్ ప్రజా పాలన ప్రతినిధి : తాండూర్ అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి ఇస్తున్న కెసిఆర్ ప్రభుత్వాన్ని గెలిపించాలని తెలంగాణ ఆగమవుతుందని ఈసారి అధిక మెజారిటీతో గెలిపించాలని శాసనసభ్యులు పైలట్ రోహిత్ రెడ్డి ప్రసంగించారు. బషీరాబాద్ ,తాండూరు, తాండూర్ టౌను, యాలాల పెద్దములు మండ లాలలో ఎన్నికల శంఖారావం కార్యక్రమంలో సభలు ముగించుకు నే సందర్భంగా గట్టేపల్లి జరిగిన బహిరంగ సభలో ప్రసంగించారు. ప్రాంతంలో 16 కోట్ల రూపాయల తో వరద నీటి కాలువ నిర్మాణం అంతర్ రింగు రోడ్డు నిర్మాణం బైపాస్ రోడ్డు నిర్మాణం, ప్రతి వ వార్డుకుకోటి రూపాయలతో మురికినీటి కాలువల నిర్మాణం అదేవిధంగా వాయు కాలుష్యం, నేత సంక్షేమ పథకాలు అమలు చేసి ఓట్లు అడుగుతున్న భారత రాష్ట్ర సమితి పార్టీనిగెలిపించాలని తాండూర్ శాసనసభ్యులు పైలట్ రోహిత్ రెడ్డి కోరారు గట్లపల్లిలో భారత రాష్ట్ర సమితి సమావేశం ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఎన్నికల శంఖారావం కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగిస్తూ తాండూర్ టౌన్ ప్రజలు చేస్తున్న అభివృద్ధిని చూస్తున్నారని రోడ్ల విస్తరణ పలుస నిర్మాణ అనేక పనులు ఆటోనగర్ నిర్మాణము మార్కెట్ నిర్మాణము నర్సింగ్ కాలేజ్ మన మంజూరు అనేక పనులను చేసి తమ ఓట్లు అడుగుతున్నామని కోరారు .మహిళలకు పెన్షన్లు వికలాంగులకు పింఛన్లు మా ప్రతి ఒక్కరికి పెన్షన్లు ఇచ్చి ఆదుకుంటున్న ప్రభుత్వం భారత రాష్ట్ర సమితి అని అందరు ఓట్లేసి గెలిపించగలరని ఆయన కోరారు. కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం గెలిచి ఇంకా అభివృద్ధి పనులు కరెంటు ఇవ్వడం లేదని అన్నారు. రానున్న ఎన్నికల్లో కారు గుర్తుకే ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపించగలరని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిఆర్ఎస్ నాయకులు కరణం పురుషోత్తం శ్రీశైలం రెడ్డి ప్రసంగించారు రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మాట్లాడుతూ అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి 24 గంటల కరెంటు ఇస్తున్న పార్టీ భారత రాష్ట్ర సమితి అని అధికమైన గెలిపించి అసెంబ్లీకి పంపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి గెలిపించి సంక్షేమ పథకాలు మళ్ళీ పునరుతం కావాలంటే భారత రాష్ట్ర సమితిని గెలిపించాలని కోరారు. తాండూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ చారి, పిఎసిఎస్ చైర్మన్ రవి గౌడ్, టిఆర్ఎస్ తాండూర్ పట్టణ నాయకులు పట్లోళ్లనర్సింలు కార్యక్రమంలో తదితరులు పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు. తాండూరు పట్టణం గాంధీనగర్ కు చెందిన వృద్ధురాలు సహజాది బేగం రోహిత్ రెడ్డికి తన ఒక నెల పెన్షన్ను విరాళంగా బహుమతిగా అందజేసింది. ఉన్న ఎన్నికల్లో కేసీఆర్ రోహిత్ రెడ్డి రెడ్డి గెలవాలని ఆమె ఆశీర్వదించింది. కార్యక్రమంలో అధిక సంఖ్యలో ప్రజలు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## దుర్గామాత పూజలో పాల్గొన్న టీడీపీ నాయకులు పబ్బతి శేఖర్ రెడ్డి



మేడిపల్లి, అక్టోబర్ 20 (ప్రజాపాలన ప్రతినిధి) ఉప్పల్ హిల్స్ కాలనీలో శ్రీ శ్రీ శ్రీ దుర్గామాత వెల్ఫేర్ అసోసియేషన్ వారు ఏర్పాటు చేసిన దుర్గామాత మండపం వద్ద కమిటీ సభ్యులు విజయ్ ఆధ్వర్యంలో జరిగిన దుర్గామాత పూజా కార్యక్రమం మరియు అన్నదానం కార్యక్రమలో పోల్కొన్న తెలుగుదేశం పార్టీ చిల్కనగర్ డివిజన్ అధ్యక్షులు పబ్బతి శేఖర్ రెడ్డి, ఉప్పల్ డివిజన్ అధ్యక్షులు తిక్క ప్రకాష్ మరియు కమిటీ సభ్యులు సేనాపతి నర్సింలు.నిర్మల. నరేష్. ఉదయ్ వంశీ. ప్రశాంత్. జి విజయ్ తదితరులు పోల్కొన్నారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు నాయకులకు అమ్మవారి పూజ ప్రసాదాలు అందించి వారిని శాలువాతో సత్కరించారు.

## దుర్గ గుడిలో అడ్డదారి దర్శనాలకు అడ్డుకట్ట

### ఆర్ధరాత్రినుంచి ఆలయ ప్రాంగణంలో కలెక్టర్

విజయవాడ: సామాన్య భక్తులకు త్వరిత గతిన దర్శనం కల్పించేలా ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్. డిల్లీరావు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. ఇందులో భాగంగా గురువారం రాత్రి ఆయన ఆలయానికి చేరుకున్నారు. కొండ కిందిభాగం నుంచి క్యూ లైన్ లో ఉన్న భక్తుల సమస్యలను తెలుసుకుంటూ, పరిష్కారం కోసం అక్కడే ఉన్న అధికారులను సమాయత్తం చేస్తూ కొండపైకి చేరారు. అనంతరం ఆయన అడ్డదారిలో దర్శనంచేసుకునేందుకు ప్రయత్నిస్తున్న కొంతమందిని నియంత్రించారు. అంతటితో ఆగకుండా అటువంటి అవకాశాలు ఉన్న మార్గాలు ఏవైతే ఉన్నాయో ఆ మార్గాలకు సిబ్బందితో తాళాలు వేయించారు. ఆ తాళాలుమొత్తం తన గుప్పిట్లో పెట్టుకున్నారు. ప్రొటోకాల్ ఉన్న వివిఐపి లకు విఐపి క్యూలైన్ ద్వారా మాత్రమే దర్శనం చేసుకునేలా అక్కడ ఉన్న సిబ్బందిని కఠినంగా ఆదేశించారు. దర్శనాల విషయంలో స్వార్థంతోఎవరైనా వ్యవహరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. దేవాలయం లోపల భాగంలో కూడా అన్ని ద్వారాలు దగ్గరుండి మూసేయించారు. అర్ధరాత్రి రెండు గంటలకు దర్శనాలు ప్రారంభం కాగానే ఆయనక్యూలైన్లు పరిశీలించేందుకు క్షేత్రస్థాయిలో పర్యటించి భక్తుల రద్దీని క్రమ పద్ధతిలో నియంత్రించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వివిధ రూపాలలో సేవలుఅందిస్తున్న స్వచ్ఛంద కార్యకర్తల ప్రతినిధులతో మాట్లాడి భక్తుల ఇబ్బందులను తక్షణమే ఉన్నత అధికారులకు సమాచారం ఇవ్వాలని చెప్పారు. సామాన్య భక్తులకు సులభతరమైన దర్శన భాగ్యంకల్పించేందుకు ఆయన నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ అధికారులకు అక్కడికక్కడే ఆదేశాలిస్తున్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలిగినా తక్షణమే స్పందించేందుకు వినాయకుడి గుడి సమీపంనుంచి కొండపై వరకు నిర్ణయాధికారం కలిగిన సబ్ కలెక్టర్, జాయింట్ కలెక్టర్ లతో సహా పోలీసు, రెవెన్యూ, అధికారులను సమన్వయం చేస్తూ అలుపెరుగని సైనికునిలా కలియ తిరుగుతూ సూచనలుఅందించారు తెల్లవారుజామున అమ్మవారి ప్రధాన ఆలయం వద్ద ఇ ఒ రామ రావు తో కలసి కలెక్టర్ ఎస్. డిల్లీరావు దీపారాధన చేసి సరస్వతి దేవికి పూజలు చేశారు. జిల్లాలో ప్రతి ఒక్కరు విద్యా బుద్ధులుజ్ఞానం, విజ్ఞానాన్ని ప్రసాదించే లా అనుగ్రహించాలని జగన్మాతను వేడుకున్నట్లు కలెక్టర్ డిల్లీ రావు తెలిపారు.

## జగిత్యాలలో రాహుల్ ఆటవిడుపు

జగిత్యాల :కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మూడవ రోజు పర్యటన జగిత్యాలలో కొనసాగింది. కాంగ్రెస్ విజయభేరి యాత్రలో భాగంగా జగిత్యాలకు వెళుతూ మార్గ మధ్యలో ఎన్ఏసీ స్టాప్ వద్ద రాహుల్ గాంధీ ఆగారు. అటుగా స్కూటీపై వెళుతున్న ప్రయాణికులతో ముచ్చటించి చిన్నారులకు చాక్లెట్స్ అందించారు. అక్కడున్న టిఫిన్ బండి వద్దకు వెళ్లి సరదాగా దోసెలు వేసారు.

## మున్సిపాలిటీలో ప్రముఖులతో కాంగ్రెస్ పార్టీ మద్దతు ఇవ్వాలి: మల్లు నందినివిక్రమార్క



మధిర అక్టోబర్ 20 మున్సిపాలిటీ పరిధిలో పలువురు ప్రభుత్వం కలిసిమల్లు నందిని విక్రమార్క మున్సిపాలిటీలో లోని ప్రముఖుల ను కలిసి ఆత్మీయ పలకరింపులు చేశారు. గడిచిన కొద్ది రోజులుగా మున్సిపాలిటీలో వర్తక వ్యాపార విద్య సంఘాలు విద్యాసంస్థలు మేధావులు విశ్రాంత ఉద్యోగులతో పాటు పలువురు సామాజిక బాధ్యత కలిగిన వారితో నందిని విక్రమార్క ఆత్మీయ సమావేశాలు నిర్వహిస్తున్నారు. ప్రతి ఎన్నికల్లో బట్టి విక్రమార్క కు సతీమణిగా పార్టీ క్రియాశీలక బాధ్యతలతో పాటు ప్రజలతో మమేకమై కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ఆమె ప్రచారం చేస్తున్నారు. ప్రతిపక్ష పార్టీ నాయకునిగా భట్టి విక్రమార్క గడిచిన కాలంలో నిర్వహించిన పాత్రను వివరిస్తూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రజలు ఆకాంక్షించిన రీతిలో సంక్షేమ అభివృద్ధి పథకాలను అమలుపరిచే దిశగా ముందస్తుగా ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను ముమ్మరంగా ప్రతి గడపకు చేర్చే విధంగా ఆమె నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాలలోని పార్టీ శ్రేణులను ముఖ్య నాయకులను ఐక్యం చేస్తూ సమన్వయంతో గడపగడపకు పార్టీ ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. ఆమె నిర్వహిస్తున్న ఆత్మీయ సమావేశాలు కాంగ్రెస్ పార్టీలో ఇప్పటివరకు స్తబ్దతగా పార్టీ కార్యకలాపాలకు దూరంగా ఉంటూ వస్తున్న అనేకమంది పార్టీ నాయకులను కలుపుకొని పోవడం ఒకింత బలాన్ని ప్రజల్లో కాంగ్రెస్ పార్టీ పట్ల నమ్మకాన్ని మరింత కల్పించేదిగా కొనసాగుతూ ఉండడం జరుగుతున్నదని పార్టీ శ్రేణులు ఉత్సాహకుపరిచిన మల్లు నందిని బట్టి విక్రమార్క రానున్న రోజుల్లో ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వాలని ఆమె తెలిపారు ఈ కార్యక్రమంలోకాంగ్రెస్ పార్టీ నాయకులు వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రంగా హనుమంత రావు,పారుపల్లి విజయ్ కుమార్. మొండి తోక సుధాకర్,చెరుకూరి నాగార్జున, ,కర్లపూడి వాసు,మాజీ ఎంపిటిసి యన్నం రజని,యన్నం కోటేశ్వరరావు,బులేద్దు రాజేంద్ర,ఆదిములం శ్రీనివాసరావు,మైలవరపు చక్రి,తదితరులు ఉన్నారు .

## దేవీ నవరాత్రుల సందర్భంగా మహా అన్నదానం



మధిర అక్టోబర్ 20 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో 22వార్డ్ బాపూజీ రోడ్ నందు గల అమ్మవారి మండపం నందు గోగుల హనుమంతురావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమాన్ని ముఖ్యఅతిథి బిఆర్ఎస్ నాయకులు మొండితోక జయకర్ రంగశెట్టి కోటేశ్వరావు అమ్మవారి ప్రత్యేక పూజలు చేసి అన్నదాన కార్యక్రమం పాల్గొని అన్నదాన కార్యక్రమని ప్రారంభించిన బిఆర్ఎస్ నాయకులు మొండితోక జయాకర్ ,మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ రంగిశెట్టి కోటేశ్వరరావు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేవీ నవరాత్రుల సందర్భంగా మహా అన్నదానం కార్యక్రమం నిర్వహించుట శుభదినంగా అమ్మవారి మూలా నక్షత్రం రోజు మహా అన్నదాన నిర్వహించటం అన్నం పరబ్రహ్మ స్వరూపిణి అన్నదానం చేయటం ఆ దుర్గామాత ఆశీస్సులు అందరికీ ఉండాలని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు వినాయకుడి గుడి చైర్మన్ శంకరాచారి పలువురు భక్తులు పాల్గొన్నారు

## మల్లు భట్టి గెలుపు కోసం యూత్ కాంగ్రెస్ గట్టిగా పనిచేయాలి



మధిర రూరల్ అక్టోబర్ 20 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో స్థానిక కాంగ్రెస్స్ కార్యాలయం లో యువజన కాంగ్రెస్ నాయకుల సమావేశం కు ముఖ్యఅతిథిగా హాజరైనశాసనసభ్యులు భట్టి విక్రమార్క కుమారుడు సూర్య విక్రమాదిత్య ఈ సందర్భంగా సూర్య మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో భట్టి విక్రమార్క అఖండ మెజార్టీతో గెలిచేందుకు గ్రామ గ్రామాన యూత్ కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ భావజాలాలను కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెడుతున్న ఆరు గ్యారంటీ పథకాలను కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోను ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లాలని సూచించారు అలాగే రానున్న 40 రోజులు కాంగ్రెస్ పార్టీ కోసం యూత్ కాంగ్రెస్ గట్టిగా పని చేయాలని తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే నిరుద్యోగులకు యువతకు అధిక ప్రాధాన్యం ఇచ్చే విధంగా కాంగ్రెస్ పార్టీ పనిచేయబోతుందని ఆయన తెలిపారుఈ కార్యక్రమంలో నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు లితూమాటి నవీన్ రెడ్డిలి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు లిఅద్దంకి రవికుమార్లి బోనకల్ మండల యువజన అధ్యక్షుడు లిభద్రు నాయక్లి చింతకాని మండల అధ్యక్షుడు లిబందెల నాగార్జునలి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ నాయకులు మండల గ్రామ శాఖ అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## మీ బిడ్డగా నన్ను ఆశీర్వదించండి: బి ఆర్ఎస్ అభ్యర్థి లింగాల కమల్ రాజ్



మధిర అక్టోబర్ 20 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో పలువురు ప్రముఖుల్ని కలిసిన జడ్పీ చైర్మన్ బి ఆర్ఎస్ అభ్యర్థి లింగాల కమల్ రాజ్ ప్రతి ఒక్కరిని కలిసి మీ బిడ్డగా నన్ను ఆశీర్వదించండి కారు గుర్తుకు ఓటేసి కెసిఆర్ చేసిన అభివృద్ధి, సంక్షేమానికి మద్దతు ఇవ్వండి. ఈ సందర్భంగా లింగాల కమల్ రోజు మాట్లాడుతూమీ బిడ్డగా నన్ను ఆశీర్వదించి అసెంబ్లీకి పంపించండి మధిర అభివృద్ధి కోసం కలసి పని చేద్దాం100 పడకల ఆసుపత్రి, మినీ ట్యాంక్ బండ్, ఇంటిగ్రేటెడ్ మార్కెట్ సహా ఇండోర్ స్టేడియం, పార్కుల ఏర్పాటు లాంటి కోట్లాది రూపాయల అభివృద్ధి అందించిన ఘనత కేసిఆర్ దేరానున్న రోజుల్లో మీ అందరి సహకారంతో మున్సిపాలిటీలో మరింత అభివృద్ధి చేసుకుందాంమధిర పట్టణంలో శుక్రవారం నాడు ఉదయం నిర్వహించిన ఎన్నికల ప్రచారం లో బి ఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి లింగాల కమల్ రాజు వారు తెలిపారు ఈ కార్యక్రమంలో మల్లాది వాసు దంపతులు బక్కీ కృష్ణ ప్రసాద్ కరివేదల సుధాకర్ పారేపల్లి వెంకటేశ్వరరావు కౌన్సిలర్ మాధవి రావూరు శ్రీనివాస్ సత్యబాబు పలువురు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు

## ఆళ్ళ కృష్ణామర్యాద పూర్వకంగా కలిసిన అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క



మధిర రూరల్ అక్టోబర్ 20 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో అమ్మ ఫౌండేషన్ చైర్మన్ లిమల్లు నందిని విక్రమార్క నియోజవర్గ మున్నూరు కాపు కన్వీనర్ ఆళ్ళ కృష్ణావారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి నియోజవర్గ మున్నూరు కాపు సభ్యులకు అందరూ మద్దతు ఇవ్వాలని ఆమె తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి పట్టణం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మిరియాల రమణ గుప్తా,సీనియర్ కాంగ్రెస్ నాయకులు రంగా హనుమంతు రావు,పారుపల్లి విజయ్ కుమార్,కర్లపూడి వాసు,మొండి తోక సుధాకర్,చెరుకూరి నాగార్జున,మాజీ ఎంపిటిసి యన్నం రజని,యన్నం కోటేశ్వరరావు,బులేద్దు రాజేంద్ర,ఆదిములం శ్రీనివాసరావు,మైలవరపు చక్రి, బహాటపు వనజ,తోట సాయి, శీలం శ్రీనివాస్ రెడ్డి,గండూరి రాంబాబు,సాంబశివ రెడ్డి, రాము,గద్దల కిరణ్,గడపంగి యేసు,గట్టిగుండె రవి,జంగా భూసందర్ రెడ్డి సైదులు,జింకల కోటేశ్వరరావు,శీలం శివారెడ్డి, తదితరులు ఉన్నారు.

## ఉప్పల్ డివిజన్లో జోరుగా ప్రచారం నిర్వహించిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి




మేడిపల్లి, అక్టోబర్ 20 (ప్రజాపాలన ప్రతినిధి): ఉప్పల్ డివిజన్లో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి నాయకులు, కార్యకర్తలతో కలిసి పలు బస్తీలలో ఇంటింటికి తిరుగుతూ సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూ జోరుగా ప్రచారం నిర్వహిస్తూ, కారు గుర్తుకు ఓటు వేసి బండారి లక్ష్మారెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమంలో పోగులు దయాకర్ రెడ్డి, అరటికాయల భాస్కర్, మేకల మధుసూదన్ రెడ్డి, వేముల సంతోష్ రెడ్డి, అన్య బాలకృష్ణ, కే. హనుమంత, సుక్క కిరణ్, జెట్టి కిషోర్, పిల్లి నాగరాజ్, చింతల నరసింహారెడ్డి, అరటికాయల వంశీ, గడ్డం పాపిరెడ్డి, మల్లికార్జున్ రెడ్డి, పంగ రాజేష్, రాణి రెడ్డి, హేమలత, నాగరాజు, వంజరి సంతోష్, కరాటే రాఘవ, కరిపే మల్లికార్జున్, గజ్జల రాజు, మల్లేష్ యాదవ్, సాధినేని సాయి, జితేందర్ రెడ్డి, అమీర్, కార్తీక్ రెడ్డి, యశ్వంత్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కౌంటింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లను పరిశీలించిన అధికారులు

హైదరాబాద్:అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ప్రతిపాదించనున్న కౌంటింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లను హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి జీ హెచ్ ఏం సి కమిషనర్ రోనాల్డ్ రోస్ శుక్రవారం పరిశీలించారు. కమిషనర్ వెంట జిల్లాకలెక్టర్ అనుదీప్, హైదరాబాద్ పోలీస్ కమిషనర్, అడిషనల్ కమిషర్ విక్రమ్ సింగ్ మాన్, ఖైరతాబాద్ జోనల్ కమిషనర్ తదితరులు వున్నారు.బహదూర్ పూర, మలక్ పేట్ ,అంబర్ పేట, ఖైరతాబాద్, జూబ్లీహిల్స్ , సికింద్రాబాద్,కంటోన్మెంట్, సనత్ నగర్, సికింద్రాబాద్ నియోజక వర్గాలకు సంబంధించిన కౌంటింగ్ కేంద్రాలు ఏర్పాటుకు పలుప్రాంతాల్లో ఉన్న ఏడ్యుకేషన్, క్రీడా ప్రాంగణాల భవనాలను అధికారులు పరిశీలించారు.

# సినిమాస్క్రీన్

## అశోక్ గల్లా నెక్ట్స్ నుంచి ఇంట్రెస్టింగ్ అప్డేట్.!




మన టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ బాబు కాంపౌండ్ నుంచి టాలీవుడ్ కి ఎంట్రీ ఇచ్చిన యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో అశోక్ గల్లా కోసం తెలిసిందే. తాను తన మొదటి చిత్రం "హీరో" తోనే మంచి హిట్ ని అందుకోగా ఆ సినిమాతో తన స్టోరీ సెలక్షన్ కూడా ఎలా ఉంటుందో తెలిపాడు. ఇక ఈ చిత్రం తర్వాత తన రెండో చిత్రాన్ని దర్శకుడు అర్జున్ జంధ్యాల తెరకెక్కిస్తుండగా టాలెంటెడ్ దర్శకుడు ప్రశాంత్ వర్మ ఈ చిత్రానికి కథని అందించాడు. పైగా ఈ సినిమా నుంచి ఫస్ట్ టీజర్ కూడా మంచి ఆసక్తి రేకెత్తించగా దీనితో అయితే అశోక్ సరికొత్త అవతార్ లో కనిపించాడు. ఇక మేకర్స్ లేటెస్ట్ గా ఇంకో ఇంట్రెస్టింగ్ అప్డేట్ ని అందించారు. దీనితో దీనితో ఈ సినిమా విలన్ ని పరిచయం చేస్తున్నట్టుగా అనిపిస్తుంది. మరి ఈ అంశంపై పవర్ ఫుల్ మ్యాన్ అంటూ ఓ వ్యక్తి పోస్టర్ పెట్టి రేపు ఉదయం 10 గంటల 35 నిమిషాలకి దీనిని రివీల్ చేస్తున్నట్టుగా తెలిపారు. మరి ఆ నటుడు ఎవరో చూడాలి.

## యూఎస్ లో "భగవంత్ కేసరి" రోర్..!




నందమూరి నటసింహం నందమూరి బాలకృష్ణ హీరోగా కాజల్ అగర్వాల్ హీరోయిన్ గా శ్రీలీల మరో ముఖ్య పాత్రలో నటించిన లేటెస్ట్ చిత్రమే "భగవంత్ కేసరి". మరి భారీ అంచనాలు నడుమ దసరా కానుకగా వచ్చిన ఈ చిత్రం అన్ని వర్గాల ఆడియెన్స్ నుంచి మంచి రెస్పాన్స్ ని అందుకోగా ఈ చిత్రం బలయ్ కెరీర్ లో మరో మంచి హిట్ గా టాక్ తెచ్చుకుంది. ఇక ఈ సినిమా ఇదే టాక్ తో సాలిడ్ వసూళ్లు కూడా నమోదు చేస్తున్నట్టుగా కూడా కన్ఫర్మ్ అయ్యింది. మరి ఈ చిత్రం యూఎస్ లో అయితే రోరింగ్ రెస్పాన్స్ ని ప్రీమియర్స్ కి అందుకోగా లేటెస్ట్ గా ఈ చిత్రం 6 లక్షల మార్క్ ని దాటేసి 1 మిలియన్ దిశగా అయితే దూసుకెళ్తుంది. దీనితో ఇది బాలయ్య కెరీర్ లో మరో సాలిడ్ ఓపెనింగ్ గా ఈ చిత్రంతో తాను అందుకున్నారు. ఇక ఈ చిత్రానికి థమన్ సంగీతం అందించగా షైన్ స్క్రీన్ సినిమాస్ వారు నిర్మాణం వహించారు.

## అత్యాశకి వెళ్లను అంటోన్న బాస్ పార్టీ బ్యూటీ




మనిషి ఆశాజీవి అంటారు... రూపాయి ఉంటే ఇంకో రూపాయి కావాలి అనుకోవడం... కోటి ఉంటే ఇంకో కోటి కావాలి అనుకోవడం అనేది మానవ నైజం. సినిమాల్లో కమెడియన్ గా చేసే వారు హీరోగా చేయాలి అనుకోవడం... క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా చేసే నటి హీరోయిన్ అవ్వాలి అనుకోవడం చాలా కామన్ విషయం. కానీ నేను మాత్రం ఆశాజీవినే కానీ అత్యాశ జీవిని కాదు అన్నట్లుగా వ్యాఖ్యలు చేస్తోంది హాట్ బ్యూటీ ఊర్వశి రౌతేలా. ఈ అమ్మడు ప్రస్తుతం ఐటం సాంగ్స్ తో ఫుల్ బిజీగా ఉంది. ఈ మధ్య కాలంలో హిందీతో పాటు సౌత్ లో కూడా స్టార్ హీరోల సినిమాల్లో ఐటం సాంగ్ అనగానే ఎక్కువ శాతం ఈమె పేరే వినిపిస్తోంది. ఈ మధ్య కాలంలో తెలుగు లో వాల్తేరు వీరయ్య, ఏజెంట్, బ్రో మరియు స్కంద సినిమాల్లో తన ఐటం సాంగ్ తో సినిమాలో మాస్ ఎలిమెంట్స్ పెంచి ప్రేక్షకుల్లో ఉత్సాహంను నింపిన విషయం తెల్సిందే. కరీనా తాజాగా ఈ అమ్మడు ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ తన కెరీర్ గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. ఈ మధ్య కాలంలో ఐటం సాంగ్స్ చేస్తూ మంచి గుర్తింపు తెచ్చుకోవడం తో కొందరు హీరోయిన్ గా తమ సినిమాల్లో నటించాల్సిందిగా కోరుతూ నా వద్దకు వస్తున్నారు. ఇప్పటి వరకు నేను హీరోయిన్ గా నటించేందుకు ఏ ఒక్కరికి కూడా ఓకే చెప్పలేదు. నాకు హీరోయిన్ గా నటించే ఆసక్తి లేదు. ప్రస్తుతం ఐటం సాంగ్స్ ను స్టార్ హీరోల సినిమా ల్లో చేస్తున్నాను. అదే హీరోయిన్ గా అయితే పెద్దగా ఫేమ్ లేని హీరోతో, చిన్న బ్యానర్ లో పెద్దగా గుర్తింపు లేని దర్శకుడితో వర్క్ చేయాల్సి ఉంటుంది. ఆ సినిమా లు ఎంత వరకు వర్కౌట్ అవుతాయో.. హీరోయిన్ గా ఎంత వరకు విజయాన్ని సొంతం చేసుకుని మరిన్ని ఆఫర్లు వస్తాయో తెలియదు. అందుకే హీరోయిన్ ఆఫర్లపై ఆసక్తి లేదు అంది. ఊర్వశి రౌతేలా చాలా మెచ్యూర్డ్ గా ఆలోచించినట్లుగా అనిపిస్తోంది అంటూ చాలా మంది సినీ విశ్లేషకులు మరియు ఆమె ఫాలోవర్స్ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. నిజానికి హీరోయిన్ గా సినిమాలు చేయాలని అందరికీ ఉంటుంది. ఊర్వశి కి కూడా ఉండే ఉంటుంది. అయితే స్టార్ హీరోల సినిమాల్లో, పెద్ద బ్యానర్ లో అవకాశాలు వస్తే అప్పుడు తప్పకుండా ఓకే చెప్పే అవకాశం ఉంది... కాని చిన్న ప్రాజెక్ట్ ల్లో చేయాలని మాత్రం ఆమెకు లేదు. ఇది మంచి కెరీర్ ప్లానింగ్ అంటూ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## శిల్పాశెట్టితో రాజ్ కుంద్రా విడాకులా




శిల్పాశెట్టి భర్త రాజ్ కుంద్రా ట్విటర్లో పెట్టిన ఓ పోస్ట్ నెట్టింట సంచలనంగా మారింది. 'మేము విడిపోయాం. దయచేసి ఈ కష్ట సమయం నుంచి బయటపడేందుకు కొంత సమయం ఇవ్వండి అని ట్విటర్లో రాసుకు రావడం బాలీవుడ్ సమా అంతటా హాట్ టాపిక్ గా మారింది. ఈరకమైన రాతతో పాటు గుండె ముక్కలైన ఎమోజీని జోడించాడు. సరిగ్గా అర్ధరాత్రి ఒంటిగంట సమయంలో ఈ ట్వీట్ చేసి సంచలనం రేపాడు. దీంతో నెటి జనులు షాక్ అయ్యారు. సడెన్ గా ఇలాంటి ట్వీట్ పెట్టాడేంటి? అని అంతా ఆశ్చర్యపో తున్నారు. శిల్పాశెట్టి–రాజ్ కుంద్రా విడిపోతున్నారా? అన్న వార్త మీడియా అంతటా దావానా లా వ్యాపించింది. ఇద్దరు సఖ్యంగానే ఉన్నారుగా? కొత్తగా కలతలేవైనా చోటు చేసుకోవడంతో ఈ రకమైన నిర్ణయం ఏదైనా తీసుకు న్నారా? అంటూ ఫిలిం సర్కిల్స్ లో పెద్ద ఎత్తున చర్చ నడుస్తోంది. అయితే ఈ ట్వీట్ వెనుక బాధకరమైన ఉద్దేశం ఏంటి? అన్నది క్లారిటీ లేదు. ఎక్కడా శిల్పా శెట్టి తో విడిపోతున్నట్లు గానీ.. గొడవపడినట్లు గానీ చెప్పలేదు. మరి నిజంగా రాజ్ కుంద్రా విడిపోయేది శిల్పతో నా? ఇంకేదైనా విషయంలోనా? అన్నది క్లారిటీ రావాలి. అయితే రాజ్ కుంద్రా కొన్ని నెలలుగా ముఖానికి మాస్క్ వేసుకుని బయట తిరుగుతోన్న సంగతి తెలిసిందే. గుమ్మం దాటి బయటకు రావాలంటే ముఖానికి మాస్క్ ఉండాల్సిందే. ముంబై వీధుల్లో అలా మాస్క్ వేసుకుని కనిపించిన వ్యక్తి ఒకే ఒక్కడు రాజ్ కుంద్రా. నీలి చిత్రాల కేసులో బెయిల్ పై బయటకు వచ్చిన దగ్గర నుంచి కుంద్రా అలాగే తిరుగుతున్నా డు. ఈనేపథ్యం తో కుంద్ర విడిపోయేది మాస్క్ తోనా? ఆ కారణంగానే అలాంటి ట్వీట్ చేసాడా? లేక శిల్పాశెట్టితో నిజంగానే కటీఫ్ అవుతుందా? అన్నది సస్పెన్స్ గా మారింది. ప్రస్తుతం రాజ్ కుంద్రా తన జీవితాన్ని 'యూటీ 69' టైటిల్ బాలీవుడ్ లో తెరకెక్కిస్తున్నారు. ఈసినిమా ప్రచారంలో భాగంగా స్టేజ్ పై ఒకే ఒక్కసారి ఆ మాస్క్ తొలగించి జనాలకి కనిపించాడు. మళ్లీ ఇంతవరకూ అలాంటి ఛాన్స్ తీసుకోలేదు.



## హిందీ రిలీజ్ ఆపుకున్న "సప్త సాగరాలు దాటి 2" టీం.!




రీసెంట్ గా కన్నడ సినిమా నుంచి వచ్చి మాంచి హిట్ అయ్యిన చిత్రాల్లో యంగ్ హీరో రక్షిత్ శెట్టి మరియు నటి రుక్మిణి వసంత్ హీరోయిన్ గా నటించిన బ్యూటిఫుల్ లవ్ స్టోరీ చిత్రం "సప్త సాగరాలు దాటి" కూడా ఒకటి. మరి దర్శకుడు హేమంత్ రావు రెండు భాగాలుగా ప్లాన్ చేసిన ఈ చిత్రాన్ని అయితే మేకర్స్ మొదటి భాగంతో మంచి సక్సెస్ అందుకోగా తెలుగులో కూడా దానికి మంచి టాక్ వచ్చింది. ఇక ఇప్పుడు పార్ట్ 2 పై కూడా అఫీషియల్ అప్డేట్ రాగా దీనితో ఈ చిత్రాన్ని మేకర్స్ నవంబర్ 17న అయితే ఈ చిత్రం సౌత్ ఇండియా ముఖ్య భాషల్లో విడుదల చేస్తున్నట్టుగా కన్ఫర్మ్ చేశారు. అయితే మొత్తం పాన్ ఇండియా భాషల్లో రిలీజ్ ఉండొచ్చు అనుకున్న ఈ చిత్రం హిందీ రిలీజ్ ప్లాన్ ని మేకర్స్ ఇప్పుడు మార్చుకున్నారు. అయితే హిందీలో మాత్రం ఈ సినిమా ఓటిటి వెర్షన్ కి రావచ్చని టాక్. ఇక ఈ చిత్రానికి చరణ్ రాజ్ సంగీతం అందించగా రక్షిత శెట్టి నిర్మాణం వహించాడు.




ఎస్ ఆర్ నగర్ ఎస్ హెచ్ ఒ మరియు సిబ్బంది.
ఎస్ ఆర్ నగర్ పోలీస్ స్టేషన్.

లక్ష్మి నరసింహా విలాస్
బి కె గూడ, ఎస్ ఆర్ నగర్,
హైదరాబాద్

Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2/29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989